RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 10 పేజీలు - 08 సోమవారం 08 డిసెంబర్ 2025


## మర్లవడ్డ గ్రామాలు.. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై జనాగ్రహం.. ఎన్నికల ప్రచారంలో ఎదురుగాలి

**తొలి అక్షరం/హైదరాబాద్, 07:** సొంత ఇలాకాలో మంత్రి సీతక్కకు నిరసన సెగ తగిలింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలకేంద్రంలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి తరపున ఆదివారం ఆమె ప్రచారం చేసి వెళ్తుండగా, మహిళలు తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలంటూ నిలదీశారు. తమకు ఇండ్లు లేవని, మంజూరు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున మహిళలు డిమాండ్ చేయడంతో గందరగోళంగా మారింది. ఇలా కాదమ్మా అంటూ వారిని వారిస్తూ.. గతంలో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఇండ్లు ఇచ్చిందని, పదేండ్లలో బీఆర్ఎస్ 30 ఇండ్లు ఇచ్చిందని, తాను వచ్చిన తర్వాత 200 ఇండ్లు ఇచ్చానని, కానీ ఇక్కడ వెయ్యి ఇండ్లు అవసరం ఉంటాయని, మిగతా వారికి కూడా ఇస్తామంటూ నచ్చజెప్పి అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆరు గ్యారెంటీలు అమలుచేయకపోవడంపై ఆదివారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చె రువుకొమ్ము తండాలో వర్ధన్నపేట ఎ మ్మెల్యే కేఆర్ నాగరాజును గిరిజనులు నిలదీశారు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ప్రచారం కోసం వచ్చి ఎమ్మెల్యే, తండావాసులతో మాట్లాడుతున్న క్రమంలో స్థానికులు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని, పెన్షన్లు ఇవ్వడం లేదని, రుణమాఫీ వ ర్తించలేదని, గ్యాస్ సబ్సిడీ రావడం లేదని ప్రశ్నించారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. ఇలా ప్రశ్నలతో ఎదురుదాడి చేయడంతో సమాధానం చెప్పలేక అక్కడినుంచి జారుకున్నారు.

# నాగరికతకు ఆత్మ భగవద్గీత


## ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం
- బృహత్ గీతోత్సవంలో భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు



**తొలి అక్షరం/ఉడుపి,డిసెంబర్ 07:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు మిగతా 2లో...





# ప్రవాసాంధ్రులు ఏపీ అభివృద్ధికి కొండంత బలం

## డాలస్ ప్రవాసాంధ్రుల భేటీలో లోకేశ్

- ఆంధ్రులు గర్వపడేలా అభివృద్ధి
- ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా నినాదం
- మీరు ఎన్ఆర్ఐలు కాదు.. ఎంఆర్ఐలు
- అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఏపీవైపే

**తొలి అక్షరం/అమరావతి, డిసెంబర్ 07:** ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమని మంత్రి లోకేశ్ అన్నారు. 'గుజరాత్, ఒడిసాలో ఒకే ప్రభుత్వం ఉండడం వల్ల అభివృద్ధి జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు కాదు.. పది కాదు.. పదిహేనేళ్లు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలో ఉండడం ఖాయం. ఆంధ్రులు గర్వపడే విధంగా అభివృద్ధిలో ముందుకెళ్తాం. విడాకులు ఉండవు.. మిస్‌ఫైర్‌లు ఉండవు.. క్రాస్ ఫైర్‌లు ఉండవు' అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. మిగతా 2లో...






## శాసనసభలో తీవ్రమైన లోపాలు

### స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ...

### ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

**తొలి అక్షరం/హైదరాబాద్, 07:** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని, మిగతా 2లో...

## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...

### డిసెంబర్ 13న లియోనెల్ మెస్సీ మ్యాచ్ ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష





## రూ.610 కోట్ల రిఫండ్‌లు

- ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం
- ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో
- విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు
- రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు
- క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు

## మార్కెట్ యార్డులు బలోపేతం

### ఏఎంసీ చైర్మన్ల నిర్ణయం

### సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా హరిబాబు ఎన్నిక



**తొలి అక్షరం/అమరావతి, డిసెంబర్ 07:** రాష్ట్రంలో వ్యవసాయ మార్కె ట్ యార్డుల వ్యవస్థను మరిం త బలోపేతం చేయడానికి సంయుక్త కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఏఎంసీ చైర్మన్లు ఏకగ్రీవంగా నిర్ణయించారు. మిగతా 2లో...

# రాష్ట్రాన్ని గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తాం



- స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మూల సిద్ధాంతం
- ఇప్పటివరకు ఒక లెక్క..తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరోలెక్క
- ప్రజాపాలనకు రెండేండ్లు ప్రజలకు శుభాకాంక్షలు
- ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు

: సీఎం రేవంత్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్, 07:** తెలంగాణను భారతదేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మూల సిద్ధాంతాలుగా ముందుకెళ్తున్నట్టు స్పష్టం చేశారు. జాతి కోసం, జనహితం కోసం గొప్ప కలలు కనాలంటే ధైర్యముండాలనీ, గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సరిగ్గా రెండేండ్ల క్రితం తనకు ఆ ధైర్యం ఇచ్చి, తమ ఓటుతో మిగతా 2లో...

## త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

- విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు
- బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ
- నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు

**తొలి అక్షరం/అమరావతి, డిసెంబర్ 07:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అపోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు.విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు మిగతా 2లో...






# నాగరికతకు ఆత్మ భగవద్గీత

(మొదటి పేజీ తరువాయి)

. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.

శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ కృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.

## త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

(మొదటి పేజీ తరువాయి)

కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది. ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం" అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

## శాసనసభలో తీవ్రమైన లోపాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై హరీశ్ రావు తన లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 10 మంది ఎమ్మెల్యేలపై తాము పిటిషన్లు దాఖలు చేసినా, వాటిపై నిర్ణయం తీసుకోకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2)ను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర హెచ్చరికలను కూడా ఆయన గుర్తుచేశారు. "ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్" అన్న చందంగా ఎమ్మెల్యేల పదవీకాలం ముగిశాక తీర్పు ఇస్తే ప్రయోజనం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. గడిచిన రెండేళ్లుగా సభా కమిటీలను ఏర్పాటు చేయకపోవడం, డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం వల్ల ప్రివిలేజ్ కమిటీ వంటివి పనిచేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయని, ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు సరైన అవకాశం ఇవ్వడం లేదని, అన్‌స్టార్డ్ ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు రావడం లేదని పేర్కొన్నారు. ఈ లోపాలను సరిదిద్దేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ హరీశ్ రావు సూచనలు చేశారు. ఏడాదికి కనీసం 30 రోజులు సభను నిర్వహించాలని, సభా కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతిని శాసనసభా వ్యవహారాల మంత్రికి కూడా పంపిన హరీశ్ రావు, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

## మార్కెట్ యార్డులు బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం మంగళగిరిలోని ఆర్‌ఆర్‌ఆర్ కన్వెన్షన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఏఎంసీ చైర్మన్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తొలుత దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ల సంఘం రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నంద్యా ల యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉపాధ్యక్షులుగా కె.సుజాత రామచంద్రరాజు(భీమవరం), వై.రమాదేవి(కనిగిరి), కోగంటి బాబు(కంచికచర్ల), జి.మునిరాజు(కుప్పం), ఎం.మంగతల్లి(పాడేరు), ప్రధాన కార్యదర్శులుగా జి. అమరనాథ్ యాదవ్(పులివెందుల), కె. ప్రవీణ్‌కుమార్ (ఉయ్యూరు), కోశాధికారిగా జి.వెంకట రమణ(నర్సీపట్నం), పలువురు అధికార ప్రతినిధులను, జిల్లా కోఆర్డినేటర్లను ఎన్నుకున్నారు. మార్కెట్ కమిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. జగన్ పాలనలో తెచ్చిన విధానాన్ని రద్దు చేసి, గతంలో మాదిరిగా యార్డు చైర్మన్లకు చెక్‌పవర్ కల్పించాలని, యార్డులను ఏ,బీ,సీ,డీ గ్రేడ్‌లుగా వర్గీకరించినట్లే.. చైర్మన్లను కూడా గ్రేడ్‌ల వారీగా తగిన సౌకర్యాలు, ఆర్థిక భరోసా, స్వయంప్రతిపత్తి కల్పించాలని.. పలు తీర్మానాలు చేశారు. సీఎం చంద్రబాబు నిర్దేశించిన 'పంచసూత్రాల' పథకం వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని చైర్మన్లు అభిప్రాయపడ్డారు.

## పక్కాగా ఓటరు జాబితాల మ్యాపింగ్

### బీఎల్‌ఓలకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ ఆదేశం



**తొలి అక్షరం/అనంతగిరి, డిసెంబర్ 07:** రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్‌యాదవ్ ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో పర్యటించారు. కొత్తూరు పంచాయతీ శివలింగపురం గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో 280, 281 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అంతకుముందు బీఎల్‌వోల విధులు, పనితీరును పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల మ్యాపింగ్‌ను ఏ విధంగా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. 2026 ప్రత్యేక ఓటరు ముసాయిదా సవరణలో భాగంగా పాత ఓటరు జాబితాలతో సరిపోల్చి కచ్చితమైన జాబితాలను మ్యాపింగ్ చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. 280, 281 పోలింగ్ కేంద్రాల పరిధిలో 60 శాతం మ్యాపింగ్ పూర్తికావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాజకీయ పార్టీలకు చెందిన బూత్ ఏజెంట్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు.

# ప్రవాసాంధ్రులు ఏపీ అభివృద్ధికి కొండంత బలం

(మొదటి పేజీ తరువాయి)

అమెరికాలో పర్యటిస్తున్న ఆయన ఆదివారం డాల్‌సలోని కర్టిస్ కల్ వెల్ సెంటర్‌లో నిర్వహించిన ప్రవాసాంధ్రుల సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీహరిహర పీఠం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్నాయని.. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉందని తెలిపారు. 'ఈరోజు స్పీడ్‌కు ఏపీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. అన్ని రంగాల్లో వేగంగా ముందుకెళ్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా నినాదం. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి, యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మేం తిరగని దేశాలు లేవు. 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురాగలిగాం. తద్వారా 16లక్షల మందికి ఉపాధి కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే 3 నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటోంది' అని వివరించారు. ఇంకా ఏమన్నారంటే..చంద్రబాబు ఐటీని పరిచయం చేశాక హైదరాబాద్ రూపుమారిపోయింది. ఈరోజు బెంగళూరుకు పోటీ ఇస్తోంది. గతంలో ఐటీ.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీ. చంద్రబాబు ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికి అది అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా.. ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం చంద్రబాబు. కార్యకర్తలే టీడీపీ బలం. వారి త్యాగాలను గుర్తు పెట్టుకుంటాం. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య.. స్థానిక ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్‌లో నిలబడిన మంజులారెడ్డికే లోకేశ్ అండ. జై తెలుగుదేశం అన్నందుకు విజయవాడలో గాంధీ కంటిచూపు పోగొట్టుకున్నారు. అధికార గర్వంతో వై నాట్ 175 అన్నారు. ప్రజలు వై నాట్ 11 అన్నారు. చివరకు ఆ పార్టీని భూస్థాపితం చేశారు. అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అంటారు. కానీ మీరు ఎంఆర్ఐలు.. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఏపీ వైపే చూస్తుంది. మీ ఊరి వైపు ఉంటుంది. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చారు. సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు 6నెలలు, ఏడాది ముందు వచ్చి ఏ పదవీ.. డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేని విధంగా 94 శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. రాబోయే రోజుల్లో ఈ రికార్డులు తిరగరాస్తాం. రెడ్‌బుక్ తన పని తాను చేసుకుంటూపోతోంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్ష సాధింపులకూ పాల్పడడం లేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. అయితే వారు అవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం. సమావేశానికి హాజరైన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలకు లోకేశ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తాను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశానని, రెండేళ్లు వాషింగ్టన్ డీసీలో ప్రపంచ బ్యాంకులో పనిచేశానని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చేశానని.. సుమారు 9ఏళ్లు ఇక్కడ ఉన్నానని, కానీ ఎన్నడూ లేని విధంగా ఈసారి డాలస్‌లో అడుగుపెట్టిన దగ్గర నుంచీ ఈ కార్యక్రమం వరకు తనకు ఘనస్వాగతం పలకడం మరచిపోలేనని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే యువగళం నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు. ఈ సమావేశాన్ని చూసిన తర్వాత టీమ్ 11కి నిద్రపట్టదని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు, ఏపీఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరి రవికుమార్, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కో-ఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్‌లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్ తదితరులు పాల్గొన్నారు. అమెరికాలో ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరం వచ్చారు. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడడం, ఆత్మహత్యలకు పాల్పడడం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. వారి గురించి కూడా ఆలోచించాలి. మీరు కేవలం జాబ్ సీకర్స్‌గా కాకుండా జాబ్ క్రియేటర్స్‌గా తయారుకావాలి. 2019లో నేను మంగళగిరిలో పోటీ చేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాను. 1960 నుంచి పెద్ద ఎత్తున తెలుగువారు అమెరికాకు వచ్చారు. అద్భుతంగా రాణించారు. మన గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు ఆ బాధ్యత మన భుజాలపై ఉంది. ప్రతిపక్షంలో ఉండగా మాకు అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టమొచ్చినా ఏపీఎన్ఆర్టీ మీకు అండగా నిలుస్తుంది.

# రాష్ట్రాన్ని గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

గెలుపించి, నిండు మనస్సుతో ఆశీర్వదించిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రెండేండ్లలో తెలంగాణను అన్ని రాష్ట్రాల్లో శిఖరాగ్రాన నిలిపేందుకు అనునిత్యం శ్రమిస్తున్నట్టు పేర్కొన్నారు. "గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో ఉన్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశాం. రుణభారంతో వెన్ను విరిగిన రైతుకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతిచ్చి అదానీ, అంబానీల లెక్క వ్యాపారర ంగంలో నిలిపాం. బలహీనవర్గాల వందేండ్ల ఆకాంక్షలను కులగణనతో కొత్త మలుపులు తిప్పాం. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకతను ఇచ్చాం. చదువొక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రం అని నమ్మి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశాం. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం. "జయ జయహే తెలంగాణ" అన్న ప్రజాకవి అందెశ్రీ గేయానికి, జన ఆకాంక్షల మేరకు అధికారిక గుర్తింపు ఇచ్చాం. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు%8"%.." అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నేటి అవసరాలు తీర్చి, పేదల సంక్షేమం కూర్చి ఇదే అద్భుతమని తాము సరిపెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారత ప్రయాణం వందేండ్ల మైలురాయికి చేరే సందర్భం 2047 నాటికి మన తెలంగాణ ఎలా ఉండాలి? ఎక్కడ ఉండాలనే విషయమై లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేసినట్టు వెల్లడించారు. గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు తాము ప్రాణం పోసినట్టు ఆయన వెల్లడించారు. ప్రపంచ వేదికపై తెలంగాణ రైజింగ్ రీ సౌండ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇప్పటి వరకు ఒక లెక్క "తెలంగాణ గ్లోబల్ సమ్మిట్" తర్వాత మరో లెక్క అని పేర్కొన్నారు. నిన్న, నేడు, రేపు..ఎప్పుడైనా ప్రజల ఆశీర్వాదమే తన ఆయుధమనీ, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వమనీ, వారి సహకారమే తనకు సమస్తమని తెలిపారు. తెలంగాణ తనకు తోడుగా ఉన్నంత వరకు, తన గొంతులో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన రెండేళ్ల విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మెస్సీతో రేవంత్ రెడ్డి టీంఫుట్‌బాల్ మ్యాచ్...

### - డిసెంబర్ 13న : ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 07:** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు.

ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

# రూ.610 కోట్ల రిఫండ్‌లు

**ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం**

**ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో**

**విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు**

**రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు**

**క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు**



**తొలి అక్షరం/ఢిల్లీ/డిసెంబర్ 07:** విమానయాన సంస్థ ఇండిగో ఎదుర్కొంటున్న కార్యకలాపాల సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కఠినంగా వ్యవహరించింది. రద్దయిన లేదా తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్‌లను ఆదివారం రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాల మేరకు ఇండిగో ఇప్పటివరకు సుమారు రూ. 610 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

విమానాల రద్దు కారణంగా తమ ప్రయాణాలను రీషెడ్యూల్ చేసుకునే వారి నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రయాణికులకు తక్షణమే సహాయం అందించేందుకు, రిఫండ్, రీబుకింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

ప్రభుత్వ జోక్యంతో ఇండిగో పనితీరు క్రమంగా మెరుగుపడుతోందని, విమానాల షెడ్యూల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. శుక్రవారం 706 విమానాలు నడపగా, శనివారానికి ఆ సంఖ్య 1,565కు పెరిగింది. ఆదివారం చివరి నాటికి 1,650కి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇతర దేశీయ విమానయాన సంస్థల కార్యకలాపాలు సజావుగా పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని తెలిపింది. ఇండిగో విమానాల రద్దుతో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు అమాంతం పెరగడంతో, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ధరలపై పరిమితి విధించింది. ఈ చర్యతో ప్రభావిత మార్గాల్లో ఛార్జీలు అదుపులోకి వచ్చాయని పేర్కొంది. అదేవిధంగా, ప్రయాణికుల నుంచి వేరుపడిన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి అందజేయాలని ఆదేశించగా, శనివారం నాటికి 3,000 బ్యాగులను ఇండిగో డెలివరీ చేసింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ప్రధాన విమానాశ్రయాల్లో పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని, కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్లు ధృవీకరించారు.

ప్రభుత్వ వేగవంతమైన చర్యలతో దేశవ్యాప్తంగా విమానయాన కార్యకలాపాలు వేగంగా స్థిరపడుతున్నాయని, పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది.

# వాసవి క్లబ్ సేవా పురస్కారాలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 7:** తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వాసవి క్లబ్బులు చేసిన సేవా కార్యక్రమాలకు గాను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో రీజియన్ త్రీ మచ్చ సోమయ్య, రీజియన్ 2 బీజ్జాల అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సేవా పురస్కారాలు కార్యక్రమం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ కె సి జి ఎఫ్ ట్రెజరర్ మేడిశెట్టి రామకృష్ణ, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ కల్వ హరికృష్ణ,లు హాజరు కాగా కార్యక్రమంలో అతిథులుగా వాసవి క్లబ్ రికాన్ అబ్జర్వర్ రామా ఉపేందర్, రికాన్ అబ్జర్వర్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్, జిల్లా జాయింట్ సెక్రెటరీ సామ రామ్మూర్తి, రీజియన్ సెక్రటరీ మంచినీళ్ల నవీన్ కుమార్, జోన్ చైర్మన్ కొమరవెల్లి లింగమూర్తి, జోన్ చైర్మన్ ఎం మోహన్ రావు, జోన్స్ చైర్మన్ దాస సాయి తేజ, వజిన పెల్లి అనిల్ కుమార్ దీప, మచ్చ సురేష్, దారం గాయత్రి పాల్గొన్న కార్యక్రమంలో 2025 వాసవి క్లబ్ లకు చేసిన సేవలకు అవార్డులు ఇచ్చినారు. కార్యక్రమంలో వాసవి మాత చిత్రపటం దగ్గర జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ జాతీయ జెండా తో మార్చ్ ఫాస్ట్ అతిథులకు జాతీయ జెండాను అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొర్రూర్ వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ వాసవి చత్రపతి శివాజీ యూత్ క్లబ్ తొరూర్ ఆధ్వర్యంలో చిత్రాల నవీన్ కుమార్ చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డుల ను అందించినారు. చాంబర్ ఆఫ్ కామర్స్ లో జరిగిన వాసవి క్లబ్ సేవా పురస్కారాలకు వాసవి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ భవిష్యత్తులో వాసవి క్లబ్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని కోరినారు. కార్యక్రమంలో తొర్రూర్ సీనియర్ సిటిజన్ వాసవి క్లబ్ ను నూతనంగా ఏర్పాటు చేసినారు. క్లబ్బుకు నూతన అధ్యక్షులుగా బిజ్జాల. వెంకటరమణ, కోశాధికారిగా కే .చంద్రయ్య లు పదవి ప్రమాణ స్వీకారం చేసినారు. కార్యక్రమం లో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారపు నిరంజన్, వాసవి వనిత క్లబ్స్ అధ్యక్షురాలు చిధిరాల గీత, చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు చిదిరాల నిఖిల్ , ప్రధాన కార్యదర్శి కందుకూరి అఖిల్, వాసవి క్లబ్ సభ్యులు చౌడవరపు రాము చిదిరాల రవి , ప్రతాపని వెంకటేశ్వర్లు,మాడుగుల. రామ్మూర్తి, జి.రమేష్,టీచర్,చిత్రపు.పురుషోత్తం,మహంకాళి.వెంకటేశ్వర్లు, మొదలగు వారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్యే దొంతి



**తొలిఅక్షరం,డిసెంబర్ 7, చేన్నారావుపేట:** మండల కేంద్రంలోని జల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ..అందరూ ఏకతాటి పై ఉండి జల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాధావత్ బాలు నాయక్ ను అలాగే వార్డు సభ్యులను గెలిపించుకునే బాధ్యత ప్రతిఒక నాయకునీ మరియు కార్యకర్తలపై ఉందని సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,మొగిలి వెంకట్ రెడ్డి, జల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు,కుర్ర వెంకటేశ్వర్లు, యటా శ్రీను, జక్క రవి, బోడ విజేందర్, మోతీలాల్, బోడ శేఖర్, జరుపుల ప్రవీణ్, శ్రీను,మెండే భద్రయ్య,యాటా శరత్, కుర్ర శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న గ్రామపంచాయతీలో కూతురు సర్పంచ్ ...తండ్రి ఉప సర్పంచ్





**పెద్దవంగర డిసెంబర్ 7 తొలి అక్షరం:** మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ బొత్తల తండ బీముల తండ రెండు తండాలను కలిపి నూతనంగా గ్రామపంచాయతీ ఏర్పడడం జరిగింది మొత్తం నాలుగు వార్డులు ఉన్నాయి తండావాసులు అందరు కలిసి ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జాటోత్ కల్పన వెంకన్న సర్పంచ్ అభ్యర్థిగా స్థానిక శాసనసభ్యులు యశస్విని రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టి పి సి సి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. వారి ఆదేశాల మేరకు బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తండావాసులు ఆనంద వ్యక్తం తెలియజేసినారు అంతేకాకుండా తండ్రి ఉప సర్పంచ్ కావడం కూతురు సర్పంచి కావడం జిల్లాలో ఇలాంటి ఎన్నిక తొలిసారి కావడం పక్కన గ్రామాలన్నీ ఎంతో గర్వపడ్డారు ఈ యొక్క గ్రామపంచాయతీకి ప్రభు త్వము ఆదుకోవాలని తండా ప్రజలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గుగులోతు బాలాజీ. మాలోతు శ్రీ కన్య. ఆంబోతు లచ్చిరాం. గుగులోత్ మంజుల.తదితరులు పాల్గొన్నారు

# ఆత్మ బలిదానాలు వద్దు పోరాటాలతోనే సాధిద్దాం

**రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూరపాటి రమేష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 7:** ఆత్మ బలిదానాలు వద్దని పోరాటాలతోనే బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధిద్దామని రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూరపాటి రమేష్ అన్నారు.ఆదివారం రాష్ట్ర బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ చంద మల్లయ్య ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ, ఆయన ఆత్మ శాంతికి తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గుర్రపాటి రమేష్ మాట్లాడుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేయాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రకటించే వరకు ఉద్యమాలు చేస్తామన్నారు. అని రాజకీయ పార్టీలోని బిసి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంటలెక్చువల్ ఫోరం చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. వీరస్వామి, నాయకులు దామర ఉపేందర్, కొత్తూరు రమేష్, దొనికెన కుమారస్వామి,అన్నపురం వెంకన్న, కొదునూరి సుధాకర్, సాదు రాములు, మామిండ్లపల్లి నాగేష్, గంధం చంద్ర మూర్తి, పూసాల భాస్కరాచారి, పానుగంటి శీను, వంగాల సోమేశ్వర్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**తొలిఅక్షరం,నర్సంపేట డిసెంబర్ 7:** నర్సంపేట పట్టణంలోని బిసి జేఏసీ జిల్లా చైర్మన్ ఈనెల 5న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపుకై వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే ప్రధాని వద్దకు అఖిలపక్ష బృందాన్ని తీసుకు వెళ్లాలని, పార్లమెంటు లో బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆకాంక్షలను గౌరవించి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఆనాటి కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రస్తుత టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన చేశారని కానీ రిజర్వేషన్లు పెంచకుండానే స్థానిక సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్లడం జరిగిందని ఇప్పటికైనా ఇకముందు జరిగే జెడ్పిటిసి, యంపిటిసి,కౌన్సిలర్ల స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని కావున అదే తరహాలో అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష బృందాన్ని ప్రధాని వద్దకు తీసుకువెళ్లి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని అన్నా అదేవిధంగా పార్లమెంటులో దేశ ప్రధాని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్లమెంటు స్థాపింపచేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలని విన్నవించడం జరిగిందని అన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయించి బీసీల ఆకాంక్షలను గౌరవించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్,మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ లతో పాటు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9న ఘనంగా' విజయ్ దివాస్' కార్యక్రమాన్ని చేపట్టాలి

**పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు.**



**తొలి అక్షరం/నర్సంపేట డిసెంబర్ 7:**నర్సంపేట పట్టణంలోని లోని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజు అని కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి,కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన డిసెంబర్ 9 అని కేటీఆర్ గుర్తుచేశారు.నవంబర్ 29న 'దీక్షా దివాస్'ను విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా'విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు.డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒకరూపంవచ్చిందనిఅన్నారు. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారిస్మరించుకుంటూ,ఆనాడు కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా నిర్వహించుకోవాలనిసూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అందరూబిజీగాఉన్నందున,గ్రామాల్లో కాకుండా నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించాలని తెలిపారు.

# గ్రామపంచాయతీలలో ఎలక్షన్ పారదర్శకంగా జరగాలి

**కోడు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**డి.ఎస్.పి కృష్ణ కిషోర్ సిఐ గణేష్ ఎస్సై ప్రమోద్ కుమార్**





**పెద్దవంగర డిసెంబర్ 7 తొలి అక్షరం:** మండల కేంద్రంలో సాయి గార్డెన్ లో జరిగిన అవగాహనా సదస్సు కార్యక్రమంలొ గ్రామపంచాయతీ ఎలక్షన్ లొ పోటీ చేసిన సర్పంచ్ వార్డ్ మెంబర్స్ అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జరగబోయే సర్పంచ్ వార్డు మెంబర్లు అభ్యర్థులు ఎలాంటి గొడవలు కానీ డబ్బులకు మందుకు ప్రలోభాలు కాకుండా చూడాలన్నారు పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి గొడవలు జరగకూడదని పారదర్శకంగా ఎన్నికలు జరుపుకోవాలని అభ్యర్థులకు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సిఐ గణేష్ ఎస్సై ప్రమోద్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ కళావేదిక సాహితి వసంతోత్సవంలో 159వ శతాదిక కవి సమ్మేళన అవార్డు అందుకున్న పోలీస్ మద్దెల సుధాకర్





**పెద్దవంగర డిసెంబర్ 7తొలి అక్షరం:** శ్రీశ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితి వసంతోత్సవం 159 వ జాతీయ స్థాయి శతాదిక కవి సమ్మేళనం వేదికపై కవి మద్దెల సుధాకర్ కవిత్వం ఆలోచన ఆవిష్కరణ మైంది కవితా గానం పదాల్లో పరిమళమై సాహిత్య వేదికను ప్రకాశింపజేసింది అక్షరాలకు నూతన శోభనిచ్చిన మీ సాహిత అభిరుచి మీ కవిత్వ ప్రతిభను అభినందిస్తూ జ్ఞాపిక శాలువాతో సత్కరించి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు ఇలాంటి సాహితీ కళ వారోత్సవాల్లో ఇంకెన్నో కవి సమ్మేళనాలు చేసి వారికి భగవంతుడు ఇంకా ఎన్నో ప్రశంస పత్రాలు అందుకోవాలని కోరుకుంటూ సన్మానం చేయడం జరిగింది



## మద్యం అక్రమంగా అమ్ముతున్న వ్యక్తులపై కేసు



**తొలి అక్షరం/ ఏన్కూర్ 7 డిసెంబర్:** ఎలక్షన్ నియమావళిని ఉల్లంఘించినందుకు గాను ఎక్సైజ్ యాక్ట్ కింద పలు గ్రామాల్లో వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో గార్లఒడ్డు, హిమంనగర్, తిమ్మారావుపేట గ్రామాల్లో వ్యక్తులు ఎలక్షన్ నియమాలను ఉల్లంఘించి అక్రమంగా మద్యం అమ్ముతున్నందుకు సెక్షన్ 34ఏ ఎక్సైజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, వారి వద్ద నుండి 107 మద్యం బాటిళ్లను సీజ్ చేయడం జరిగిందని ఎస్సై సంధ్య తెలిపారు.

## టీక్య తండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నిక

### - శాలువాతో సన్మానం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయన్న



**పెద్దవంగర డిసెంబర్ 7తొలి అక్షరం:** మండలం లోని టీక్య తండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జాటోత్. దివ్యభారతి భర్త రాజు నాయక్ 6 వార్డ్ మెంబర్ల అభ్యర్థులు 1వ వార్డు సభ్యులు ధరావత్.సరోజ2వ వార్డు సభ్యులు ధరావత్. శ్రీను ఉప సర్పంచ్3వ వార్డు సభ్యులు ధరావత్ భద్రమ్మ4వ వార్డు సభ్యులు జాటోత్ లక్ష్మీ 5వ వార్డు సభ్యులు భూక్య వీరన్న 6వ వార్డ్ సభ్యులు గూగులోత్ పూల్ సింగ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య శ్రీను నాయక్ ,మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి సమక్షంలో తొర్రూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారికి ప్రత్యేక అభినందలు తెలిపి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూరు పెద్దవంగర మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కన్నతల్లి లాంటి ఊరి రుణం తీరుస్తా...




**తొలి అక్షరం/ రామన్నపేట,డిసెంబర్ 7:** రామన్నపేట మండలం బోగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కూనూరు సాయికుమార్ గౌడ్ ను, ఎన్నికల పోటీలో మీ ముందు నిలిచానని,మీయొక్క అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి నన్ను ఆశీర్వదించండి.ఊరి ప్రజల బాగు కొరకు గ్రామఅభివ ృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నానని,నన్ను మరియు వార్డు మెంబర్ల అందరిని దీవించి ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ మాట్లాడు తూ అభివ ృద్ధి చేసే వ్యక్తికి మీ ఓటు వేసి పట్టం కట్టాలన్నారు .ఇంటింటి ప్రచారంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిర్వహణ

**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 7:** రామన్నపేట మండలం నందు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయుచున్న సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఈరోజు స్థానిక జెపి ఫంక్షన్ హాల్ నందు ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఎన్నికల ఖర్చుపై అవగాహన కల్పిస్తున్న అడిషనల్ డిఆర్డిఓ సురేష్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో రాములు, తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి, వ్యయ పరిశీలకులు కరా?కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన స్వచ్ఛ విద్యాలయలను అభినందించిన బైరి సరళ మండల విద్యాశాఖ అధికారిణి



**తొలి అక్షరం,చేన్నారావుపేట డిసెంబర్ 7:** మండల కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారిప్రకటించిన స్టేట్ లెవల్ కు ఎంపిక అయిన స్వచ్ఛవిద్యాలయ పాఠశాలలు 8 లోచెన్నారావుపేట మండలం నుండి 2 పాఠశాలలు అమృ తండా,ప్రాథమికపాఠశాల, కేజీవివి పాఠశాలలు స్టేట్ లెవల్ కు ఎంపిక అయిన సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బానోతు వెంకన్న,మిట్టపల్లి జ్యోతి లను ఎం.ఈ.ఓ. బైరి సరళ అభినందించారు. ఈసందర్భంగాఎం.ఈ.ఓ.మాట్లాడుతూ.. ఈ స్వచ్ఛ విద్యాలయ అనేది భారత ప్రభుత్వం చేపట్టిన ఒకే ఒక కార్యక్రమం.దీని ముఖ్య ఉద్దేశ్యం దేశం లోని అన్ని పాఠశాలలో పరిశుభ్రత,మంచి పారిశుద్ధ్య,సౌకర్యాలు, మరుగుదొడ్లు,స్వచ్ఛమైన,త్రాగునీరు, చేతులు కడుక్కోవడం కొరకు ఏర్పాటు చేసిన సింకులు. తద్వారాఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన వాతావరణం ను సృష్టించి విద్యార్థులలో పరిశుభ్రమైన అలవాట్లను పెంపొందించడం ఇది స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగం అని .దీనిలో భాగంగా పాఠశాలలకు రేటింగ్ ఇచ్చి ప్రోత్సాహకాలనుఅందిస్తున్నారు అని అన్నారు స్వచ్ఛ ఎవం హరిత విద్యాలయ పేరుతో పాఠశాలకు రేటింగ్ ఇచ్చి ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రోత్సహించడం.దీని నినాదం పెహలే సపాయి,పిర్ పదాయి అనగా ముందు శుభ్రత, తర్వాత చదువు అని అర్థం.ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థుల తోపాటుఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,సమాజం ను పరిశుభ్రత లో భాగస్వాములను చేస్తుంది.ఈ స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం దేశ వ్యాప్తంగా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహద పడుతుందని ఎం.ఈ. ఓ. బైరి సరళ తెలిపారు.

## బ్రతికున్నంత కాలం కాంగ్రెస్ పార్టీలోనే ఎమ్మెల్యే గెలుపు కొరకు కృషి చేశాం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 7:** కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసే అధికారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ కు లేదని నర్సింహులపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ రెబల్ అభ్యర్థి గుండాల భిక్షం తీవ్రంగా విమర్శించారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండాల భిక్షం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుని అనుమతి లేకుండానే ఏకపక్ష నిర?యాలతో మండల మొత్తంగా ఆయన చెప్పింది వేదంగా అన్నట్లుగా పార్టీని అస్తవ్యస్తంగా నడిపిస్తున్నాడని అన్నారు.గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేస్తున్నానని ఏ రోజు కూడా కాంట్రాక్టు పనులు గాని,పథకాలు తనకు గాని అడగలేదని అన్నారు.ఆయన పార్టీ ముసుగులో ప్రతిపక్ష పార్టీలకు సహాయ సహకారాలు చేస్తున్నారని,డబ్బుల కొరకు అమ్ముడు పోయే వ్యక్తులము కాదని పార్టీ కొరకు కష్టపడ్డామని, ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఎన్నికలకు నిరంతరాయంగా క ృషి చేశామని అన్నారు.ఒకే ఇంట్లో నాలుగు పదవులను అనుభవిస్తున్నారని దళితుల పట్ల మమకారం లేదని మమ్మల్ని అగౌరవ వపరుస్తున్నారని అన్నారు.అవకాశం వచ్చిన రిజర్వేషన్ సర్పంచ్ పదవి ఆయనకి ఇష్టం లేదని,ఆయనకు ఇష్టం ఉన్న అభ్యర్థులకు నడుచుకునే వ్యక్తికే అవకాశం ఇచ్చారని అన్నారు.మమ్ములను బెదిరింపులకు గురి చేస్తున్నాడని,అతనితో మాకు ప్రాణహాని ఉందని ఏం జరిగినా ఆయనే బాధ్యత వహించాలని మేము జీవితాంతం కాంగ్రెస్ పార్టీతోనే కొనసాగుతామని ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనే పనిచేస్తామని అన్నారు.

## ప్రజల అభీష్టం మేరకే స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్

- సొంత పార్టీ నాయకులు వెన్నుపోటు
- ఎమ్మెల్యే ని తప్పుదోవ పట్టిస్తున్న అవకాశవాదు.
- కూస సరిత సుదర్శన్ పటేల్ స్వతంత్ర సర్పంచి అభ్యర్థి




**తొలిఅక్షరం,డిసెంబర్ 7 చెన్నారావుపేట:** మండల కేంద్రం లోని ఖాదర్ పేట స్వతంత్ర అభ్యర్థి కూస సరిత సుదర్శన్ పటేల్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మొదలు కొని ఎన్నో రకాల సేవలను కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని తను తన కుటుంబం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి తనకు తోచిన సహాయ సహకారాలను అందించడం జరిగింది. అని అందుకుగాను తన సతీమణి సరిత కి సర్పంచి అభ్యత్వాన్ని ఇస్తారని ఆశతో వేచి చూశాను అని తెలియజేశారు. తనకు పార్టీ తరపున ఉన్న కొందరి చర్యల వల్ల ఆ అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే ఖాదర్పేట్ గ్రామానికి చెందిన కూస సుదర్శన్ పటేల్ గత రెండు పర్యాయాలుగా సర్పంచి అభ్యర్థానికి పోటీ చేసినప్పటికీ తన అభ్యర్థిత్వాన్ని తన చుట్టూ ఉన్నటువంటి తమ పార్టీ లోని కొందరు తనకి వెన్నుపోటు పొడుస్తూ బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసి తనకు గత రెండు పర్యాయాలు గా ఎంతో ఆర్థిక నష్టం కలిగించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.గతంలో వారసత్వ భూమి విషయంలో కూడా తనను నమ్మించి నష్టపరిచారని తన ఎదుగుదలను చూసి ఓర్చుకోలేని కొందరు ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి తన పైన తప్పుడు సమాచారాన్ని అందిస్తూ తన విషయంలో తప్పు దోవ పట్టిస్తున్నారు అని అన్నారు.అయితే ఈసారి పట్టు వదలకుండా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి తన సతీమణి సరితని దింపాలి అని నిశ్చయించుకున్నాడు. నాటినుండి తన సర్పంచ్ అభ్యర్థత్వానికి విత్ డ్రా చేసుకొనుటకు బలవంతం చేస్తున్నారని తెలియజేశారు. అయితే గ్రామ ప్రజల సహకారంతో వారి యొక్క ఆశీర్వాదాలతో స్వతంత్ర అభ్యర్థనైన పొంది ముందుకు సాగాలని ఉద్దేశంతోనే నామినేషన్ వేశానని నామినేషన్ వేసిన నాటినుండి పార్టీలోని కొందరు పెద్దలు రాజకీయంగా తనను దెబ్బతీయాలని చూస్తూ ఇబ్బందికులకు గురి చేస్తున్నారని తన బాధను విన్నవించారు.

## ఇదెక్కడి అన్యాయం రా బాబో?

- ఓటరుకు సంబంధం లేకుండా ఓటు బదిలీ.?
- అధికారుల నిర్లక్ష్యమా లేక నాయకుల పెత్తనమా?
- షాద్ నగర్ మీ సేవా సెంటర్ నిర్వహికుడి ఘనకార్యాం.!
- కంసాన్ పల్లి నుండి మొగిలి గిద్దకు ఓటు ట్రాన్సఫర్ చేసిన ఘనుడు...
- ఎన్నికల్లో గెలిస్తాడేమోనని ఓటు బాధలాయింపు?
- ఇదెక్కడి అన్యాయం,,,ఇందులో ఎవరి ప్రమేయం ఉంది?
- అధికారులు ఏం చేస్తున్నారు ఇంతకు?
- ఓటు బదిలీలో రాజకీయం జరిగిందా లేక.. కక్ష సాధింపా?
- లభోదిబో అంటున్న సదరు వ్యక్తి
- కంసాన్ పల్లి గ్రామంలో ఘటన



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 07:** ప్రజాస్వామ్యంలో ఓటు వేసే హక్కు ఎంత ముఖ్యమో ఎన్నికల్లో నిలబడి గెలవడానికి కూడా అంతే అవకాశం ఉంది...అలంటిది అసలు ఓటే లేకుండా చేసే చేయడం ఏంటి?రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును అందులో ఓటు కలిగి ఉన్న వ్యక్తికి సంబంధం లేకుండా



ఇతరుల ఓటును బదిలీ చేయడమేంటిని,తన ఓటును ఇష్టం వచ్చినట్లు వేరే గ్రామానికి బదిలీ చేయడం పై సర్వత్రా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు సదరు వ్యక్తి...బాధితుడు తెలిపిన ప్రకారం... ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన మహ్మద్ సలీమ్ తండ్రి పేరు మహ్మద్ సర్వర్ అనే వ్యక్తి ఓటు ఇప్పుడు ప్రమాదంలో పడి చివరికి ఓటుకే ఎసరొచ్చింది..గ్రామానికి చెందిన ఒక మీ సేవా నిర్వహికుడు తన తెలివితేటలతో ఏకంగా ఇతని ఓటును కంసాన్ పల్లి నుండి మొగిలి గిద్దకు బధలాయింపు చేసి తన కక్ష తీర్చుకున్నాడు..ఇదేంటని గ్రామంలో అంగన్వాడీ,గ్రామ పంచాయతీ కార్యదర్శిలను అడగగా తెల్ల మొహం వేయడం వంతయింది..ఓటు తనకే తెలియకుండా జరిగిన అన్యాయం పై మహ్మద్ సలీమ్ ఆర్డీవో ను వివరణ కోరగా... ఓటు బదిలీ చేసిన వ్యక్తి వివరాలను లేఖ ఇవ్వడం జరిగిందని తెలిపారు... అయితే అసలే పంచాయతీ ఎన్నికలు మరి ఇతని ఓటు హక్కును వినియోగించుకునేనా?...

## ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన గరిక సత్యనారాయణ సర్పంచ్ అభ్యర్థి రామన్నపేట






**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 7:** రామన్నపేట పట్టణ కేంద్రంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లిగరికె సత్యనారాయణ తరువాత రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 3,4,5,8,9 వార్డుల్లో మరియు ఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి క ృష? ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుడు సాయి ఈశ్వరాచారి

### - బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

### - నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు ఎంపీ వద్దిరాజు, శుభప్రద్ పటేల్, దూదిమెట్ల




**తొలి అక్షరం/ఖమ్మం డిసెంబర్ 7 :** బీసీ రిజర్వేషన్స్ పెంపుదల విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన మోసాన్ని తట్టుకోలేక నిండు ప్రాణాలర్పించిన సాయి ఈశ్వరాచారి అమరవీరుడని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నాయకులు శుభప్రద్ పటేల్, దూదిమెట్ల బాలరాజు యాదవ్ లు అన్నారు. ఆదివారం ఈశ్వరాచారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో 42శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ఎన్నికలకు ముందు, ఆ తర్వాత ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పంచాయతీ ఎన్నికల్లో కేవలం 17శాతం మాత్రమే కేటాయించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఈశ్వరాచారి ప్రాణత్యాగం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. జగద్గిరిగుట్ట బీరప్ప నగర్ లోని స్వర్గీయ ఈశ్వరాచారి నివాసాన్ని రవిచంద్ర, పటేల్, యాదవ్ తదితర ప్రముఖులు ఆదివారం సాయంత్రం సందర్శించి ఆయన చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరవీరుడు ఈశ్వరాచారి అకాల మరణం పట్ల ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శుభప్రద్ పటేల్, బాలరాజు యాదవ్ తదితర ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందరరేగా దివంగత ఈశ్వరాచారి తల్లి ప్రమీల, సోదరుడు నందీశ్వర్, ఈశ్వరాచారి సతీమణి కవిత, కూతుళ్లు క్రితిక, సాయిచిట్టి, కుమారుడు సాయిదత్తాలను వారు ఓదార్చి పరామర్శించారు. తమతో పాటు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

# స్టాండర్డ్ షిట్టీరియో ఇంటర్నేషనల్ కరాటే



**తొలి అక్షరం:వలిగొండ, డిసెంబర్, 07:** యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ బాడీ సమావేశం బోనగిరి సిపిఐ పార్టీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి కరాటే గ్రాండ్ మాస్టర్ పీ బాలరాజు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసినారు వారు మాట్లాడుతూ స్టాండర్డ్ కరాటే గత నలభై ఐదు సంవత్సరాల నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లా లో వేల మంది విద్యార్థులు విద్యార్థులను కరాటే మాస్టర్స్ గా జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడం జరిగిందని అలాగే నేడు సమాజంలో అమ్మాయిలపైన జరుగుతున్న అగైత్యాలను ఎదుర్కోవడానికి అమ్మాయిల తల్లిదండ్రులు మార్షల్ ఆర్ట్స్ తప్పనిసరిగా నేర్పించాలని వారు పిలుపునిచ్చారు తదనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా పి. బాలరాజ్ జిల్లా అధ్యక్షులు గా భోనగిరి ముత్యాలు జనరల్ సెక్రెటరీ అన్యెపు వెంకట్ ట్రెజరర్ పి. పవన్ఉపాధ్యక్షులుగా మారగోని సుదర్శన్ గంగాదేవి జంగయ్య అప్పం చెన్నకేశ్వర్ బండే ప్రవీణ్ జాయింట్ సెక్రెటరీ కనుకు రాజు చింతకింది రాజకుమార్ కుతాటి వినోద్ కుమార్ ఆర్ నరసింహ లను నిన్ను కోవడం జరిగిందని స్టాండర్డ్ షిటోరియో గ్రాండ్ మాస్టర్ బాలరాజు గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎండి మొహిముద్ బోయిని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నవీన్ గెలిపించుకుందాం

- హాజిపల్లి రూపురేఖలను మార్చేద్దాం • సర్పంచ్ అభ్యర్థి నవీన్‌ను గెలిపించండి
- ధనవంతులు ఉంటే గ్రామం అభివృద్ధి చెందదు.. పనివంతులు అవసరం.
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్07:** ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శక్తిని మరింత బలోపేతం చేయడం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాన్ని సందర్శించిన ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడారు. 270 గడపలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలు గత 15 నెలల్లో ప్రజలకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే నేను ఎమ్మెల్యే అయ్యాను. స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం కావడంతో గ్రామాల సమస్యలు పెరిగిపోయాయి. ఇప్పుడైనా సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకుంటే ఈ సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని వెల్లడించారు. **నీతిగా, నిజాయితీగా పనిచేసే వ్యక్తి నవీన్** నవీన్ గతంలో ఆదర్శ గ్రామ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాడని ఎమ్మెల్యే శంకర్ గుర్తుచేశారు.కొత్త వేషాల ముసుగు వేసుకొని కొంత మంది రాజకీయాల్లోకి వస్తున్నారు. దోచుకోవడం దాచుకోవడం చేసే అలాంటి వారిని ఎన్నుకుంటే మీరు గోసపడాల్సిందే. హాజిపల్లి కోసం పని చేసే మనుషులు కావాలి.మాటలతో కాదు, పనులతో నిరూపించేవారు కావాలని చెప్పారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి నవీన్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి.ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్లు, సంక్షేమ పథకాల విస్తరణ, గ్రామ అభివృద్ధి ప్రణాళికలు ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు .**ధనవంతులు ఉంటే గ్రామం అభివృద్ధి చెందదు...పనివంతులు అవసరం.** అలాంటి పనివాడు నవీన్‌ను సర్పంచ్‌గా గెలిపించాలని శంకర్ అన్నారు.హాజిపల్లి అభివ ృద్ధికి తాను అండగా ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి నా బాధ్యత.నవీన్‌కు మీ బాధ్యత ఓటు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి నవీన్‌ను సర్పంచ్‌గా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఎమ్మెల్యే శంకర్ విజ్ఞప్తి చేశారు.

# రాజులకొత్తపల్లిలో కాంగ్రెస్ దామోదర్ రెడ్డి గెలుపే గ్రామ అభివృద్ధి దిశ!

## సీనియర్ నాయకుడు కిషోర్ రెడ్డి పిలుపు

## - "ఉంగరం గుర్తుపై ఓటు వేసి గ్రామ భవిష్యత్తును గెలిపించండి"



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 7:** నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేడి జోరందుకుంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొండ దామోదర్ రెడ్డి గ్రామంలో అడుగుపెట్టిన ప్రతి చోట ప్రజల నుంచి విశేష స్పందన దక్కించుకుంటున్నారు. గ్రామ కాంగ్రెస్ సీనియర్ యువ నాయకుడు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధి దిశగా బలమైన సందేశం ఇచ్చారు."రాజులకొత్తపల్లి అభివ ృద్ధి చెందాలంటే దూరద ృష్టి, నిజాయితీ, కర్తవ్యబద్ధత కలిగిన నాయకత్వం కావాలి. సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా నడిపించే నాయకుడు దామోదర్ రెడ్డి మాత్రమే. ఈ గ్రామ భవిష్యత్తు కోసం, ప్రతి ఇంటి అభివ ృద్ధి కోసం, ఈసారి ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఘన విజయంతో దామోదర్ రెడ్డిని గెలిపించాలి" అని కిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# చిన్ననాగారంలో 9వ వార్డు చెడుపాక సురేష్ ప్రజల్లో ఆదరణ



**తొలి అక్షరం/ఇనుగుర్తి డిసెంబర్ 7:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్ననాగారం గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 9వ వార్డు ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వార్డ్ మెంబర్ అభ్యర్థిగా చెడుపాక సురేష్ ప్రచారంలో దూసుకుపోతూ ఇంటింటి తిరుగుతూ ప్రజలను పలకరించగా..ప్రతి ఇంటిలోనూ ఆయనకు వెలకట్టలేని ఆదరణ లభిస్తోంది. సురేష్ మాట్లాడే తీరు, చెప్పే మాటలు, ప్రజలతో కలిసిపోవడయివీటన్నింటి వల్ల ఆయనపై ప్రజల్లో విశ్వాసం మరింతగా పెరుగుతోంది."ఈసారి నాకు అవకాశం ఇవ్వండి.. మీ కళ్ల ముందే అసలైన అభివ ృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తాను. సమస్య చెప్పడానికి మీరెవరినీ వెతకాల్సిన అవసరం లేదు.. నేనే మీ ఇంటికే వచ్చి పరిష్కరిస్తాను" అని సురేష్ హామీ ఇవ్వగా, ప్రజలు విశ్వాసంతో తలూపుతూ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నారు.సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ, మౌలిక వసతులు వంటి సమస్యలన్నింటినీ పూర్తి చేస్తానన్న సురేష్ మాటలు గ్రామంలో చర్చనీయాంశమయ్యాయి. యువత నుంచి మహిళలు, పెద్దలు వరకూ అందరూ ఆయనతోపాటు ప్రచార బ ృందంలో నడుచుకుంటూ రావడం 9వ వార్డులో ఎన్నికల వాతావరణాన్ని మొత్తం మార్చేసింది.

# ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా..: నీర్నెముల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి








**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 7:** ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు భారీ ర్యాలీ గా బయలుదేరి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలోనే మన గ్రామం అభివ ృద్ధి చెందుతుందని అన్నారు. నిరుపేద కుటుంబాలకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,కళ్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆడపడుచులు,యువకులు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు.

# రాత్రి పది వరకూ ప్రజల కోసం... సేవలో వీరారెడ్డి పల్లి రేషన్ డీలర్ రాజు!"



**తొలి అక్షరం ఇనుగుర్తి డిసెంబర్ 7:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని వీరారెడ్డి పల్లెలో రేషన్ డీలర్‌గా పనిచేస్తున్న రాజు గ్రామంలో సేవాభావానికి ప్రతీకగా నిలుస్తున్నారు. లబ్ధిదారులందరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత రేషన్ బియ్యం అందేలా ప్రతి నెలా ముందుగానే గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో సమాచారం పంపిస్తూ ప్రతి కుటుంబానికి రేషన్ చేరేలా క ృషి చేస్తున్నారు.గ్రామస్తులు ఉదయం నుంచే పొలాలకు వెళ్లి సాయంత్రం అలసటగా తిరిగివస్తారన్న విషయాన్ని అర్థం చేసుకున్న రాజు, వారికి సౌకర్యంగా ఉండేందుకు రాత్రి పది గంటల వరకూ రేషన్ పంపిణీ కొనసాగిస్తున్నానని తెలిపారు. "మునుపు దండోరా పెట్టి ఊరంతా తిరగాల్సి వచ్చేది%ా% ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఉండటంతో ఒక్క మెసేజ్‌తోనే సమాచారం అందుతుంది. ఎవరు మిస్ అవకుండా అందరికీ బియ్యం అందడం మా మొదటి బాధ్యత" అని రాజు అన్నారు.గ్రామంలోని యువకులు కూడా రేషన్ వివరాలను తెలియని కుటుంబాలకు చేరవేసి సహకరిస్తుండటం మంచి విషయమని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల కోసం ఇటువంటి సేవ చేస్తూ రాత్రివేళల వరకూ పనిచేస్తున్న రాజును గ్రామ ప్రజలు అభినందిస్తూ ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

# రాజుల కొత్తపల్లిలో బాల ప్రచారకుడు

- కత్తెర గుర్తు జెండా పట్టుకుని ఊరంతా సందడి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 7:** నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి పూర్తిగా కొత్త మలుపు దొరికింది. పెద్దల ప్రచారానికి పక్కన, ఈసారి గ్రామం మొత్తం మాట్లాడుకుంటున్న ద ృశ్యంఒక చిన్న బాల ప్రచారకుడు. పసితనపు చిరునవ్వుతో, చిన్న సైకిల్‌పై కత్తెర గుర్తు జెండా ఎగురవేస్తూ గ్రామం గల్లీ గల్లీకి చేరుకున్న ఈ చిన్నారి అందరి దృష్టిని తనవైపు తిప్పేశాడు.**వయసు అమాయకమైనా... ప్రచారం మాత్రం అసలైన నాయకుడిలా!** చిన్న సైకిల్ హ్యాండిల్‌కి కత్తెర గుర్తు బోర్డు కట్టుకుని, చేతిలో జెండా పట్టుకుని ఏకాగ్రతతో ముందుకు సాగుతున్న అతని రూపం గ్రామంలో చూసిన ప్రతి ఒక్కరినీ అబ్బురపరిచింది. బాలుడి ఉత్సాహాన్ని చూసి పెద్దలు, మహిళలు, యువత అందరూ చిరునవ్వులు చిందించారు. అలసట ఏమాత్రం లేకుండా గల్లీ గల్లీ తిరుగుతున్న అతనిని చూస్తూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**తొలి అక్షరం/నర్సంపేట డిసెంబర్ 7:** పట్టణంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాని కి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ,మహిళా సంఘం అధ్యక్షురాలు గుంటి రమ. మాట్లాడుతూ...నర్సంపేట లో జరిగిన భారీ బహిరంగ సభలో సీఎంరేవంత్,రెడ్డిమాట్లాడుతూ.. చేపలు పట్టే వ ృత్తి బెస్తవారిదేనానడం మన కులాన్ని అధికారికంగా ప్రకటించడం మన అందరికీ గర్వకారణం.ఎందుకంటే మన వ ృత్తిని మనకు కాకుండా చేస్తున్న ఇతర కులాల పోటీ నుంచి మన వ ృత్తిని గుర్తించడం మనకు సంతోషం.అనాదిగా చేపల వ ృత్తిపై ఆధారపడి బతుకుతున్న బెస్తలకు ఉపాధి అవకాశాలు లేక సరియైన చెరువులు లేక జీవన భ ృతి కష్టమవుతుంది. ఇప్పటికైనా మనమందరం కలిసి మన కులాన్ని మన వ ృత్తిని బ్రతికించుకోవాల్సిన అవసరం ఉంది.తాత ముత్తాతల నుండి నియోజకవర్గంలోని ప్రతి చెరువులో మనకు సభ్యత్వం ఉండేది. ఈరోజుల్లో ఏ చెరువులో సభ్యత్వం లేకుండా ఉన్నాము.ఇప్పటికైనా మన కుల సభ్యులకు చెరువులలో సభ్యత్వం చేపలు అమ్ముకోవడానికి మార్కెట్ సదుపాయం కల్పించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమం లో ప్రచార కార్యదర్శి సుదర్శన్, దుర్గ స్వామి,కేదారి,శ్రీనివాస్, సాంబయ్య,శ్రీనివాస్ మహిళా సంఘం సభ్యులు రేఖ,రజిత, శైలజ,సుజాత,మాధవి,నాగమణి, స్వరూప,లలిత,భారతమ్మ,అనురాధ,విజయ తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న బిఎస్పి అభ్యర్థి

## నకిరికంటి నరేష్ బీఎస్పీ అభ్యర్థి రామన్నపేట






**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 7:** రామన్నపేట బీఎస్పీ సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో భాగంగా చాపల మార్కెట్ లోనీ చాపల వ్యాపారులతో బి.ఎస్.పి పార్టీ అభ్యర్థి ఎందుకు గెలిపించుకోవాలనో అభ్యర్థి వ్యాపారస్తులకు వివరంగా తెలియజేయడం జరిగింది

# ఆలోచించి ఓటు వేయండి

## టిఆర్ఎస్ అభ్యర్థి మిర్యాల మల్లేష్‌నీ గెలిపించండి

## చిరుమర్తి లింగయ్య నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 7:** రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మిర్యాల మల్లేష్ పార్టీ వార్డు మెంబర్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

# ఇనుగుర్తిలో బీజేపీ... బూర మహేందర్ వైపు ప్రజల చూపు

## చందన్న నేతృత్వంలో 6,7,8 వార్డుల్లో ప్రచార తుఫాన్



**తొలి అక్షరం/ఇనుగుర్తి డిసెంబర్ 7:** ఇనుగుర్తి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బూర మహేందర్ గెలుపు కోసం గ్రామం దద్దరిల్లేలా ప్రచారం వేగం పెరిగింది. మానుకోట జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు ఒద్దిరాజు రామ్ చందర్ రావు (చందన్న) స్వయంగా రంగంలోకి దిగడంతో ప్రచారానికి కొత్త జోష్ చేరింది.6, 7, 8 నెంబర్ల వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకున్న చందన్న, అభ్యర్థి గుర్తు 'బ్యాట్' కు మీ అమూల్యమైన ఓటును ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి పలకరించడంతో ప్రచార ఊపు మరింత పెరిగింది. స్థానిక యువత, మహిళలు, వ ృద్ధులంతా ప్రచార బ ృందానికి సహకరించడంతో బీజేపీ వర్గాల్లో ఉత్సాహం నెలకొంది.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించండి డాక్టర్ రాపోలు సహజ



తొలి అక్షరం :వలిగొండ, డిసెంబర్, 07: వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామ సర్పంచి అభ్యర్థిగా డాక్టర్ రాపోలు సహజ, విద్యావంతురాలు, చిన్న వయసులో సర్పంచి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, నన్ను నిలబెట్టడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలకి అందుబాటులో ఉంటూ, అన్ని సంక్షేమ ఫలాలు అందే విధంగా, నిస్వార్థంగా పనిచేస్తానని, కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, దా సిరెడ్డిగూడెం గ్రామ ప్రజలను, వేడుకుంటున్న డాక్టర్ సహజ, నా గెలుపును దాసిరెడ్డిగూడెం గ్రామ ప్రజలకు అంకితం చేస్తాను అన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించండి పల్సం రమేష్



తొలి అక్షరం :వలిగొండ, డిసెంబర్, 07: వలిగొండ పట్టణ ప్రజలు సర్పంచ్ అభ్యర్థిగా నా గుర్తు కత్తెర గుర్తు అని, నాతో వార్డు సభ్యులను, కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని, నిస్వార్థంగా పనిచేస్తూ, అందరికీ అందుబాటులో ఉంటానని, మీ బీసీ బిడ్డగా, నన్ను అక్కున చేర్చుకుంటారని, పట్టణ ప్రజలను పేరుపేరునా, వలిగొండ మల్లేపల్లి గ్రామ ప్రజలను, శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను, కత్తెర్ గుర్తుపై మరొకసారి, ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన వేడుకుంటున్న మీ పల్సం రమేష్.

# వలిగొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ వెంకట్ పాపిరెడ్డి



తొలి అక్షరం/వలిగొండ, డిసెంబర్, 07: వలిగొండ సర్పంచిగా గెలిపించాలని నా గుర్తు ఉంగరం గుర్తు అని గ్రామ ప్రజలను, వాడవాడలో తిరుగుతూ తన అభ్యర్థనను ఓటర్లకు వివరిస్తున్నారు, గత తన తండ్రిగారైన, కుంభ వెంకట రమణారెడ్డి, 30 సంవత్సరాలు సర్పంచిగా ఐదు సంవత్సరాలు సమితి ప్రెసిడెంట్, గత ఐదు సంవత్సరాలు నేనే ఎంపీటీసీగా, గెలుపొంది గ్రామ ప్రజలకు ఎంతో సేవ చేశానని, ఈసారి మళ్లీ అభ్యర్థన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మరొక్కసారి వేడుకుంటున్న వెంకట పాపిరెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ...

తొలి అక్షరం/కరీంనగర్ రూరల్,డిసెంబర్7: కరీంనగర్ రూరల్ మండలంలోని ఎలగందుల, బద్దిపల్లి, కమాన్ పూర్ గ్రామల నాయి బ్రాహ్మణ శ్రీ వెంకటేశ్వర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గఎన్నికలు ఆదివారం రోజున జరిగాయి.ఇట్టి ఎన్నికల్లోగౌరవ అధ్యక్షులుగా గడ్డం ధనస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సంఘ అధ్యక్షులుగా బోనకుర్తి నాగరాజు, ఉపాధ్యక్షులు అవుదుర్తి రమేష్.,జనరల్ సెక్రెటరీ సారంపల్లి శ్రీకాంత్.,గౌరవ సలహాదారులు గడ్డం రామచందర్. కార్యవర్గ సభ్యులు గాలి పెల్లి శివకుమార్.,బోనకుర్తి ఆంజనేయులు., సింగిరాల రాజేంద్రప్రసాద్.,బోనకుర్తి బలరాం. బోనకుర్తి అనిల్.,సంఘ సభ్యులు – గడ్డం శ్రీహరి.,గడ్డం సిద్ధి రామేశ్వర్. గడ్డం రాంప్రసాద్.,బోనకుర్తి శివ. బోనకుర్తి మహేష్ ,బోనకుర్తి బాబు. గడ్డం సాయి మణికాంత్. గడ్డం సృజన్. గడ్డం సాహిత్. గాలి పెల్లి గణేష్. గడ్డం సాయిక ృష?. అవదుర్తి వివేక్. సింగిరాల వేణు లు ఎన్నికయ్యారు.



# ప్రజా ఆశీర్వాదంతోనే... అధికారం సాధ్యం

**మంచి గుణవంతుడు చంద్ర శేఖర్ గౌడ్... మీకు అందుబాటులో ఉండే వ్యక్తి**

**బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి**

**ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాది**

**గత ప్రభుత్వంలో వీర్లపల్లి గ్రామానికి చేసిందేమీ లేదు**

**రాజకీయాలకు ఆస్తులు అంతస్తులు పనికిరావు**

**రాందేవ్ రెడ్డి హయంలో చదువుకున్న నన్ను సర్పంచ్ గా నిలబెట్టారు - ఎమ్మెల్యే శంకర్**

**వీర్లపల్లి గ్రామ సర్పంచ్ గా శేఖర్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి -ఎమ్మెల్యే**

**కద్దరు బట్టలు వేసుకున్న ప్రతి వాడు లీడర్ కాలెడు**

**ఒక మంచి నాయకుడిగా ఎదగాలంటే చాలా కష్టపడాలి: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 07: నందిగామ మండలం వీర్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందరేగా గ్రామస్తులతో మాట్లాడుతూ%ా%2 సంవత్సరాలు ఎన్నికలు ఆలస్యం కావడం జరిగింది. గ్రామం వేగవంతంగా అభివ ృద్ధి చెందాలంటే చంద్ర శేఖర్ గౌడ్ కు మీ సంపూర? మద్దతు ప్రకటించాలని కోరారు. అవకాశవాదులకు కాదు. ఆశయం ఉన్నవాడికి మీ ఓటు వేయాలన్నారు. మహోన్నతమైన సుగుణాలు కలిగిన ఆశయం ఉన్న వారికి ప్రజా ఆశీర్వాదం అవసరం అని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు.మీ ఓటు ఐదు సంవత్సరాల భవిష్యత్తును నిర?యిస్తుందని.గుర్తుచేశారు. అందుబాటులో ఉండే సమస్యను వింటూ వెంటనే స్పందించే వ్యక్తినే ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నిన వారికి మీ ఓటుతో గుణపాఠం చెప్పండి.వాళ్ల లాగా దిగజారుడు రాజకీయాలు మేము చేయమని స్పష్టం చేశారు.గ్రామ అభివ ృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.సమస్యల పరిష్కారానికి మార్గం ఒక్కటే మనసున్న శేఖర్ గౌడ్ను గెలిపించండని కోరారు.గ్రామంలో ఉన్న అనేక సమస్యలను తమ ద ృష్టికి తీసుకువచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.విభేదాలను పక్కన పెట్టి గ్రామ అభివ ృద్ధికి కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు.విమర్శలను పక్కన పెట్టండి.అభివ ృద్ధిని సాధించుకుందాం.అవకాశం ఇవ్వండి.బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ప్రగతిని పరుగులు పెట్టిద్దాం.ప్రజా ఆశీర్వాదం తోడైతే, శేఖర్ గౌడ్






ప్రజా సేవ చేసి గ్రామ రుణం తీర్చుకునే భాగ్యం పొందుతాడని ఎమ్మెల్యే శంకర్ అభ్యర్థించారు. ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అభ్యర్థించారుకద్దరు బట్టలు వేసుకున్న ప్రతివాడు లీడర్ కాలేడు ఒక నాయకుడిగా ఎదగాలంటే చాలా కష్టపడాలి సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన నన్ను చదువుకున్నవాడినని రాజకీయాల్లో ఉంటే పదిమందికి న్యాయం చేస్తాడు అన్న ఉద్దేశంతో నన్ను రాందేవ్ రెడ్డి సర్పంచ్ గా నిలబెట్టి గెలిపించారు. ఇప్పుడు ఈ సర్పంచ్ ఎన్నికల్లో మంచి వ్యక్తి సర్పంచ్ అభ్యర్థి శేఖర్ గౌడ్ ను సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించి వీర్లపల్లి గ్రామం అభివ ృద్ధి బాటలో పయనించాలంటే ఆయన గెలుపు చాలా ముఖ్యం షాద్నగర్ ఎమ్మెల్యేగా నేనున్నాను అభివ ృద్ధి విషయం నేను చూసుకుంటా మీరు ఓటు వేసి శేఖర్ గౌడును సర్పంచ్ గా గెలిపించండి చాలు అన్ని అభ్యర్థించారు.

# ప్రజాభిమానంతో ముందుకు దూసుకెళ్తున్న రిమోట్ గుర్తు అభ్యర్థి మానయ్య

**కొందుర్గు అభివృద్ధిని తెచ్చే నాయకుడు మానయ్యకే ప్రజా ఆశీర్వాదం**





తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 07: కొందుర్గు గ్రామంలో ఎన్నికలలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి భీమారం మానయ్య ప్రచారా పర్యటనలో ఘన స్వాగతం పలికారు. 1, 2, 13, 14వ వార్డుల్లో స్వయంగా పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని సమస్యలు విన్నారు.గ్రామంలో తాగునీటి సమస్యలు, కాలువలు రహదారి మరమ్మతులు, విద్యుత్ సమస్యలు, వ ృద్ధులకు పెన్షన్లు, యువతకు ఉపాధి అవకాశాలు. ఇలా ప్రజలు చెప్పిన ప్రతీ సమస్యను ఓర్పుతో వింటూ, వాటి పరిష్కారం కోసం స్పష్టమైన హామీ ఇస్తూ ముందుకు సాగారు.ప్రతి గడప కూడా మంచి పరిపాలన కోసం ఎదురుచూస్తోంది. సమర్థుడైన నాయకుడు వస్తే గ్రామ రూపురేఖలు మారుతాయని పలువురు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తుండగా మానయ్య రాజకీయ అనుభవం ఉన్న, అందరితో కలిసిపోయే మంచి వ్యక్తి.ఇలాంటి నేత వస్తే గ్రామం మరింత అభివ ృద్ధి చెందుతుందని మరికొందరు ప్రశంసించారు.గ్రామ అభివ ృద్ధి ప్రజా సంక్షేమం పారదర్శక పరిపాలన అనే మూడు ముఖ్య లక్ష్యాలతో ముందుకు సాగుతున్నానని స్పష్టం చేశారు.టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి. కొందుర్గు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నాకు ఒక అవకాశం ఇవ్వండని భీమారం మానయ్య ప్రజలను అభ్యర్థించారు.ప్రజల ఆశీర్వాదమే నా బలం. మీ నమ్మకానికి తగ్గట్టుగా గ్రామ అభివ ృద్ధి నా ఏకైక ధ్యేయం. మీ సమస్యలే నా పథకం, మీ అభ్యున్నతే నా లక్ష్యమని తెలిపారు.

# గుంట నక్కలు... దగా కోర్ నాయకులను ఎన్నుకోవద్దు

**చేగూరు సర్పంచ్ అభ్యర్థి మంకాల శ్రీశైలంకు మద్దతుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 07: చేగూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజల ముందుకు తిరిగి వస్తున్న దగా కోర్ నాయకులను జాగ్రత్తగా గుర్తించాలని, మోసపోవద్దని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అలాంటి వారికి ఓటు వేయడం పూర్వపు తప్పులను మళ్లీ ఆహ్వానించుకున్నట్టే అవుతుందని హెచ్చ రించారు. విద్యావంతుడైన, గ్రామాభివ ృద్ధి పట్ల నిబద్ధత కలిగిన చేగూరు మంకాల శ్రీశైలంను సర్పంచ్గా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో నిజమైన అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ శ్రీశైలంకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ సందరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ా%తెలంగాణ ముఖ్యమంత్రి నాయకత్వంలో గ్రామాలకు అమూల్యమైన సంక్షేమ పథకాలు చేరుకుంటున్నాయని,ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మరింత బలపడాలంటే నిబద్ధత కలిగిన నాయకత్వం అవసరమని,గ్రామ అభివ ృద్ధి పేరుతో ప్రజలను దగా చేసిన పాత నాయకులు మళ్లీ రంగంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని,ప్రజలు నిజాయతీ గల అభ్యర్థులనే ఎన్నుకోవాలని స్పష్టం చేశారు.మంకాల శ్రీశైలం విజయం గ్రామ అభివ ృద్ధికి మార్గదర్శకమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ఆలోచించి, గ్రామ భవిష్యత్తు ద ృష్టిలో పెట్టుకుని సరైన నిర?యం తీసుకోవాలని కోరారు.

# మోత్కూల గూడ గ్రామ అభివృద్ధిని కలిసి చేసుకుందాం

**● గ్రామ 6వ వార్డు అభ్యర్థిగా వానరసి రవి ● యువతకు అవకాశం ఇవ్వండి**



తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 07: మోత్కూల గూడ గ్రామపంచాయతీ 6వ వార్డు అభ్యర్థిగా వానరసి రవి భారీ ఎత్తున ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ, యువత అభివ ృద్ధి గ్రామ అభివ ృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు.గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేయండి.మన గ్రామంలో మార్పు సాధిద్దామని రవి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.06 వార్డు అభ్యర్థి రవి మాట్లాడుతూ...యువతకు ఒక అవకాశం ఇస్తే గ్రామం ఎలా మారుతుందో చూపిస్తాను. చదువుకున్న వారు ముందుకు రావాలి.చదువుకున్న సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నన్ను మీ గడపదాటి ఆశీర్వదించండని చెప్పారు. మోత్కూల గూడ గ్రామానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వస్తున్నాను.పరిశ్రమల యజమానులతో చర్చలు జరిపి మన యువతకు ఉపాధి కల్పించడం నా ప్రధాన లక్ష్యమని హామీ ఇచ్చారు.గ్రామంలో ఉన్న సమస్యలు వీధి దీపాలు, కాలువలు, రహదారులు, శుద్ధి నీటి సమస్యలు, హరితహారం, యువతకు క్రీడాసౌకర్యాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నానని రవి తెలిపారు.ఈసారి చదువుకున్న యువతకు అవకాశం ఇవ్వండని ఆయన ప్రజలను కోరారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాదే

**● పార్టీ అభ్యర్థి మధును గెలిపించండి:**

**ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



తొలి అక్షరం/కల్లూరు, డిసెంబర్ 7 : మండల పరిధిలోని పేరువంచ గ్రామమునకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కీసర మధుసూదన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. ఈ సందరేగా గ్రామములో భారీ ర్యాలీ చేపట్టినారు. ఈ సందరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే గ్రామం మరింత అభివ ృద్ధి చెందుతుందని, ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ గ ృహాలు, సిసి రోడ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని వారు భరోసా ఇచ్చారు. గ్రామాన్ని అభివ ృద్ధి చేసే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు గ్రామాభివ ృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కీసర మధుసూదన్ రెడ్డి ని సర్పంచ్ గా గెలిపించే బాధ్యత మీ పైనే ఉందనీ, అభివ ృద్ధిచేసే బాధ్యత మాపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోహ్లీ మరో ఘనత ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డుల్లో నంబర్ 2



వన్డే ఫార్మాట్లో రెచ్చిపోయి ఆడుతున్న విరాట్ కోహ్లీ ) మరో ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికాపై రెండు వన్డేల్లో శతకాలతో చెలరేగిన విరాట్.. వైజాగ్‌లో అర్ధ శతకంతో మెరిసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' () అవార్డుకు ఎంపికకయ్యాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో విరాట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలవడం ఇది పన్నెండోసారి. దాంతో.. వన్డేల్లో అత్యధిక పర్యాయాలు ఈ అవార్డు గెలుచుకున్న రెండో క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు విరాట్. 11 పర్యాయాలు ఈ అవార్డు అందుకున్న శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య (ను కోహ్లీ అధిగమించాడు.ఫార్మాట్ ఏదైనా సరే క్రీజులో ఉంటే పరుగుల వరదే అన్నట్టుగా ఆడే విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. తనకు ఎంతో అచ్చొచ్చిన ఈ ఫార్మాట్‌లో రికార్డు సెంచరీలు బాదిన కోహ్లీ.. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ విజయాలతోనూ రికార్డు నెలకొల్పాడు. దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో 302 రన్స్‌తో 12వసారి ఈ అవార్డు పట్టేశాడీ మాజీ కెప్టెన్. అయితే.. వన్డేల్లో అత్యధిక పర్యాయాలు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌లు గెలుపొందిన రికార్డు సచిన్ టెండూల్కర్ () పేరిట ఉంది.క్రికెట్ గాడ్‌గా కోట్లాది మంది గుండెల్లో కొలువైన సచిన్ తన కెరీర్లో 15 సార్లు ఈ అవార్డును అందుకున్నాడు. ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉన్న కోహ్లీ.. మరో నాలుగైదు సిరీస్‌లు ఆడితే మాస్టర్ బ్లాస్టర్ రికార్డు బ్రేక్ చేయడం ఖాయం. ఇప్పటికే వన్డే సెంచరీల్లో సచిన్‌ను దాటేసిన కోహ్లీ.. రాంచీలో 52వ వన్డే శతకంతో అంతర్జాతీయ క్రికెట్ ఒక ఫార్మాట్లలో అత్యధిక సెంచరీల వీరుడిగా అవతరించాడు. అయితే.. ఇప్పటికైతే వచ్చే వరల్డ్ కప్ 027)లో ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు విరాట్.

# గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడుల వరద



**లక్ష కోట్ల రూపాయలకు చేరిన ఆస్తులు**

గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నప్పటికీ పెట్టుబడిదారులు మాత్రం వెనుకంజ వేయడం లేదు. ప్రస్తుతం గోల్డ్ ఈటీఎఫ్ ఆస్తుల విలువ లక్ష కోట్ల రూపాయల మార్క్‌ను అధిగమించిందని జెరోధా ఫండ్ హౌజ్ తన నివేదికలో వెల్లడించింది. గోల్డ్ ఈటీఎఫ్‌లు పారదర్శకంగా ఉండటం, పన్ను సమర్థవంతమైన పెట్టుబడులుగా ఉండటంతో ఎగబడి ఇన్వెస్ట్ చేస్తున్నారని పేర్కొంది.

**ఈ కీలక మైలురాయికి చేరుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం.** అక్టోబర్ 2004 నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు గోల్డ్ ఈటీఎఫ్‌ల ఏయూఎం రెండింతలు పెరిగినట్టు వెల్లడించింది. ఒక 2025లోనే గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.27,500 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని తెలిపింది. గడిచిన ఐదేండ్లలో వచ్చి పెట్టుబడులు ఒక 2025లో ఇన్వెస్ట్ చేయడం విశేషం. రికార్డు స్థాయిలో పెట్టుబడులు పెట్టడం, ధరలు ఆకాశాన్ని అంటుతుండటం, ఈటీఎఫ్‌లపై నమ్మకం పెరగడంతో వంటి కారణాలతో పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతున్నదని పేర్కొంది. ధరలు పెరగడంతోపాటు డిజిటల్ ఇన్వెస్ట్‌మెంట్లపై నమ్మకం పెరుగుతుండటం ఇందుకు కారణమని విశ్లేషించింది.

**భారీగా పుంజుకున్న ఇన్వెస్టర్లు**

భౌతిక బంగారంతో పోలిస్తే గోల్డ్ ఈటీఎఫ్‌లపై దీర్ఘకాల మూలధన లాభాలపై పన్ను 12.5 శాతంగా వసూ లు చేస్తుండటంతో కూడా పెట్టుబడులు పుంజుకోవడానికి ప్రధాన కారణమని తెలిపింది. దీంతో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు పెట్టేవారు రాకెట్ వేగంతో దూసుకు పోతున్నారు. అక్టోబర్ 2020లో 7.83 లక్షల మంది ఇన్వెస్ట్ చేయగా. .అదే ఈ ఏడాది అక్టోబర్ నాటికి 95 లక్షలకు చేరుకున్నారు. గోల్డ్ ఈటీఎఫ్‌లు 83 టన్నుల గోల్డ్‌ను కలిగివున్నాయి. పసిడి ఈటీఎఫ్‌ల తోపాటు వెండి ఈటీఎఫ్‌లకు ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతున్నది.

**1.30 లక్షల దిగువకు పుత్తడి**

బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. గత నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన పుత్తడి శనివారం కాస్త శాంతించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.540 తగ్గి రూ.1,30,150కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.1,30, 690గా ఉన్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.500 తగ్గి రూ.1,19,300గా నమోదైంది. అలాగే కిలో వెండి రూ.1,95,900 వద్ద స్థిరంగా ఉన్నది.

# చివరి వన్డేలో శతకం తర్వాత జైస్వాల్ సంచలన నిర్ణయం



విశాఖ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 9 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో యంగ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ సూపర్ సెంచరీ(116) చేసిన సంగతి తెలిసిందే. ఓపెనర్ గా వచ్చి.. స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో చక్కటి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్ విజయంతో భారత్ 2-1తో వన్డే సిరీస్ ను కైవసంచేసుకుంది. ఇది ఇలా ఉంటే సూపర్ సెంచరీ తర్వాత జైస్వాల్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నాడు.తన దేశవాళీ జట్టు ముంబై తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ 2025లో ఆడాలని జైస్వాల్ నిర్ణయించుకున్నాడు. ఈ విషయాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ సీనియర్ అధికారి ఒకరు ధృవీకరించారు. జైస్వాల్ లో చివరిగా 2023-24 ఎడిషన్‌లో కనిపించాడు. ఈ టోర్నీలో అతడికి మంచి రికార్డు ఉంది. 26 ఇన్నింగ్స్‌ల్లో 136.42 స్ట్రైక్‌రేట్‌తో 648 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉండటం గమన్హారం. డిసెంబర్9 నుంచి సౌతాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో జైస్వాల్‌కు చోటు దక్కలేదు. జైస్వాల్‌కు గత కొంతకాలంగా అంతర్జాతీయ టీ20 మ్యాచుల్లో అవకాశాలు రావడం లేదు. అభిషేక్ శర్మ విధ్వంసకర ప్రదర్శనలతో జైస్వాల్ స్థానాన్ని ఆక్రమించాడని క్రీడా నిపుణులు చెబుతున్నారు.ఇదిలా ఉంటే టీమిండియా వెటరన్ స్టార్ రోహిత్ శర్మకూడా సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో ఆడతాడని ప్రచారం జరుగుతుంది. టెస్ట్, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ ఈ ఈ టోర్నీ ఆడేందుకు సుముఖత వ్యక్తం చేశాడని సమాచారం. రోహిత్ కానీ జైస్వాల్ కానీ ముంబై జట్టుకు ఎప్పుడు అందుబాటులోకి వస్తారనే దానిపై మాత్రం అధికారిక సమాచారం లేదు. 2025లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో ఉన్న ముంబై ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో 5 విజయాలు సాధించి గ్రూప్-ఏలో టాపర్‌గా కొనసాగుతుంది. ముంబై తమ చివరి గ్రూప్ మ్యాచ్‌ను డిసెంబర్ 8న ఒడిషాతో ఆడనుంది.

# జీరో బ్యాలెన్స్ బ్యాంక్ ఖాతాలు ఉన్నవారికి ఆర్‌బీఐ శుభవార్త అదేంటో తెలిస్తే ఎగిరి గంతులేస్తారు




సాధారణ కస్టమర్లకు ఉపశమనం కలిగించేలా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలో రిజర్వ్ బ్యాంక్ () గణనీయమైన మార్పులు చేసింది. ఈ మార్పులలో అపరిమిత నెలవారీ డిపాజిట్లు, ఎటువంటి పునరుద్ధరణ రుసుము లేకుండా ఉచిత ఏటీఎం లేదా డెబిట్ కార్డ్ వినియోగం, సంవత్సరానికి కనీసం 25 పేజీల ఉచిత చెక్‌బుక్, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్, పాస్‌బుక్ లేదా నెలవారీ స్టేట్‌మెంట్ ఉన్నాయి. ఈ బేసిక్ సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్ మార్పులను అమలు చేయడానికి రిజర్వ్ బ్యాంక్ బ్యాంకులకు ఏడు రోజుల సమయం ఇచ్చింది.ఇప్పుడు ఉచిత ఉపసంహరణకు పరిమితి ఎంత ఉంటుంది బ్యాంకులు నెలకు కనీసం నాలుగు ఉచిత ఉపసంహరణలను అనుమతించాల్సి ఉంటుంది. వాటిలో వారి హెూమ్ బ్రాంచ్ ఏటీఎంలు, ఇతర బ్యాంకుల లావాదేవీలు కూడా ఉంటాయి. ఈ కొత్త నియమం ప్రకారం.. వంటి డిజిటల్ చెల్లింపు లావాదేవీలు ఉపసంహరణలుగా పరిగణించరు. అంటే ఈ డిజిటల్ లావాదేవీలకు వినియోగదారులకు విడిగా ఛార్జీ విధించరు. ఇప్పటికే ఖాతాదారులు కొత్తగా ప్రవేశపెట్టిన ఫీచర్ల కోసం అభ్యర్థించవచ్చు. అయితే సాధారణ పొదుపు ఖాతాదారులు తమ ఖాతాను ఖాతాగా మార్చుకోవచ్చు. వారికి ఇప్పటికే మరే ఇతర బ్యాంకులో ఖాతా లేకపోతే మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది.ఈ కొత్త మార్పులు ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. అయితే బ్యాంకులు వారి అభీష్టానుసారం వాటిని ముందుగానే స్వీకరించవచ్చు. ఆర్బీఐ తన బాధ్యతాయుతమైన వ్యాపార ప్రవర్తనా మార్గాలు, కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇది బ్యాంకులు అందించే బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ) ఖాతాల ఫ్రేమ్‌వర్క్‌ను అధికారికంగా మారుస్తుంది. నెలకు కనీసం నాలుగు సార్లు డబ్బు విత్‌డ్రా చేయడానికి ఎటువంటి ఛార్జీ ఉండదు. వ్యాపారంవంటి డిజిటల్ చెల్లింపులు నాలుగు సమయ పరిమితిలో లెక్కించరు. అంటే స్వైప్ చేసినా ఇతర లావాదేవీలకు ఎటువంటి ఛార్జీలు విధించరు. మీరు సంవత్సరానికి కనీసం 25 పేజీల చెక్ బుక్ సౌకర్యం, ఉచిత ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్, ఉచిత పాస్‌బుక్ లేదా నెలవారీ స్టేట్‌మెంట్ కూడా పొందుతారు. ఏటీఎం, డెబిట్ కార్డులు ఎటువంటి వార్షిక రుసుము లేకుండా అందిస్తాయి బ్యాంకులు.మార్పు ఉద్దేశ్యం ఏమిటి?ఈ మార్పులను అమలు చేయడం ఉద్దేశ్యం %దీూదీణ% ఖాతాలకు ప్రాముఖ్యతను పెంచడం, వాటి ప్రయోజనాలను అర్థం చేసుకోవడం. ఈ కొత్త నియమాలు స్థానిక ప్రాంత బ్యాంకులు, గ్రామీణ సహకార బ్యాంకులు, పట్టణ సహకార బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు, చెల్లింపు బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులతో సహా అన్ని బ్యాంకులకు వర్తిస్తాయి.

# ఒక పరుగు తేడాచరిత్రను మార్చేసిన విజయాలు



భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగే వన్డే మ్యాచ్‌లు ఎప్పుడూ హై-ఇంటెన్సిటీ, ఉత్కంఠభరితంగా సాగుతుంటాయి. రెండు జట్ల బలమైన బ్యాటింగ్, అద్భుతమైన బౌలింగ్ కారణంగా అనేక సార్లు మ్యాచ్ ఫలితం చివరి బంతి వరకు తేలకుండా, చాలా తక్కువ పరుగుల తేడాతో తేలింది. కేవలం 1 నుంచి 5 పరుగుల తేడాతో చరిత్ర సృష్టించిన ఆ మర్చిపోలేని మ్యాచ్‌ల గురించి తెలుసుకుందాం.

**1. భారత్ సౌతాఫ్రికా 2010 (జైపూర్) 1 పరుగు తేడా**

2010 ఫిబ్రవరి 21న జైపూర్‌లో జరిగిన మ్యాచ్ అత్యంత థ్రిల్లింగ్ మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది. భారత్ ముందుగా బ్యాటింగ్ చేసి 299 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సౌతాఫ్రికా చివరి ఓవర్ వరకు పోరాడింది. కానీ భారత బౌలర్లు ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొని కేవలం 1 పరుగు తేడాతో భారత్‌కు అద్భుత విజయాన్ని అందించారు.

**2. భారత్ సౌతాఫ్రికా 2011 (జోహన్నెస్‌బర్గ్) 1 పరుగు తేడా**

2011లో జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన మ్యాచ్‌లోనూ భారత్ అదే చరిత్రను పునరావృతం చేసింది. భారత్ కేవలం 191 పరుగుల సాదాసీదా లక్ష్యాన్నే నిర్దేశించినప్పటికీ, భారత బౌలర్లు మళ్లీ అద్భుతాలు చేశారు. సౌతాఫ్రికా విజయం అంచుకు చేరుకున్నా, చివరికి మరోసారి 1 పరుగు తేడాతో ఓడిపోయింది. తక్కువ స్కోర్ చేసిన మ్యాచ్‌లు కూడా ఎంత ఉత్కంఠభరితంగా ఉంటాయో ఈ మ్యాచ్ నిరూపించింది.

**3. భారత్ సౌతాఫ్రికా 1993 (కోల్‌కతా) 2 పరుగుల తేడా**

భారత క్రికెట్ చరిత్రలోని సువర్ణ అధ్యాయాలను గుర్తుచేసే మ్యాచ్ ఇది. 1993 నవంబర్ 24న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో భారత్ 196 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. సౌతాఫ్రికా గెలుపు వైపు దూసుకెళ్లినా, భారత బౌలర్లు చివరి ఓవర్లలో అద్భుతంగా పుంజుకుని కేవలం 2 పరుగుల స్వల్ప తేడాతో జట్టుకు విజయాన్ని అందించారు.


**4. సౌతాఫ్రికా భారత్ 2022 (కేప్ టౌన్) 4 పరుగుల తేడా**

2022 జనవరి 23న కేప్ టౌన్‌లో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా విజయం సాధించింది. సౌతాఫ్రికా ఇచ్చిన 288 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టు దాదాపు గెలిచేసింది. కానీ, చివరి ఓవర్లలో ముఖ్యమైన వికెట్లు కోల్పోవడం వల్ల మ్యాచ్ చేజారిపోయింది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా

**5. సౌతాఫ్రికా భారత్ 2015 (కాన్పూర్) %-% 5 పరుగుల తేడా**

2015లో కాన్పూర్‌లో రిగిన హై-స్కోరింగ్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా నెగ్గింది. 304 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్ అద్భుతంగా ఆరంభించినా, కీలక సమయంలో కొన్ని వికెట్లు కోల్పోయింది. ఫలితంగా సౌతాఫ్రికా కేవలం 5 పరుగుల తేడాతో గెలిచి, భారత్‌ను నిరాశపరిచింది.

# బిగ్ అలర్ట్.. జనవరి నుంచి ఈ పాన్ కార్డులు చెల్లవు




ఆధార్ కార్డు, పాన్ కార్డు నేటి కాలంలో అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి. అయితే పాన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయడం చాలా అవసరం. మీరు ఇంకా లింక్ చేయకపోతే వెంటనే చేయండి. డిసెంబర్ 31 లోపు మీరు మీ ఆధార్-పాన్ కార్డును లింక్ చేయకపోతే జనవరి 1 నుండి పాన్ కార్డు నిష్క్రియంగా మారుతుందని ఆదాయపు పన్ను శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139 ప్రకారం.. ఆధార్-పాన్ కార్డు లింక్ అందరికీ తప్పనిసరి.సమస్య ఏమిటి?మీకు ఆధార్ కార్డు, పాన్ కార్డు లింక్ లేకపోతే పాన్ కార్డు నిష్క్రియం అవుతుంది. దీనివల్ల ఆదాయపు పన్నులు దాఖలు చేయడం, పన్ను వాపసులు, బ్యాంకింగ్ లావాదేవీలు లేదా స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడంలో సమస్యలు తలెత్తవచ్చు. పాన్ కార్డు నిష్క్రియం చేయబడితే %ఱణా/ఱజూ% మరింత తగ్గించబడుతుంది. అదనంగా సీనియర్ సిటిజన్లకు అందుబాటులో ఉన్న వివిధ రాయితీలు. పొదుపు ఖాతాలు అందుబాటులో ఉండవు. బ్యాంకుల్లో కేవైసీ కారణంగా అకౌంట్ నిలిపివేయవచ్చు.ఈ ఏడాది ఏప్రిల్ 3న మార్గదర్శకాలను జారీ చేసింది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీని ఉపయోగించి పాన్ కార్డులను పొందిన వారు డిసెంబర్ నాటికి ఆధార్-పాన్ కార్డ్ లింక్ చేయడం తప్పనిసరి. సేల్.. ఎన్నడు లేని ఆఫర్లు!ఆధార్-పాన్ లింక్ చేయడం ఎలా?మీరు ఇంటి నుండే మీ ఆధార్-పాన్ కార్డును లింక్ చేసుకోవచ్చు. దీని కోసం మీరు ముందుగా ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్‌కి వెళ్లాలి.తరువాత లింక్ ఆధార్ ఆప్షన్ పై క్లిక్ చేయండి.

ఇప్పుడు పాన్, ఆధార్ నంబర్, పేరును నమోదు చేయండి.

తర్వాత ని నమోదు చేయండిమీరు సకాలంలో లింక్ చేయకపోతే మీకు రూ.1000 జరిమానా విధించబడుతుంది.ఇప్పుడు లింక్ అభ్యర్థనను సమర్పించండి.మూడు నుంచి ఐదు రోజుల్లో ఆధార్-పాన్ లింక్ అవుతుంది.పాన్ కార్డ్ ఇన్‌యాక్టివ్‌గా ఉంటే ఏమి చేయాలి?

మీ పాన్ కార్డ్ ఇప్పటికే డీయాక్టివేట్ అయి ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ముందుగా ఆదాయపు పన్ను పోర్టల్‌కి వెళ్లండి.

ఇప్పుడు మీరు ఇ-పే టాక్స్ ద్వారా రూ. 1,000 జరిమానా చెల్లించాలి.

తర్వాత పాన్-ఆధార్ లింకింగ్ ప్రక్రియను పూర్తి చేయండి.


మీ పాన్ కార్డ్ ఇప్పుడు 30 రోజుల్లో యాక్టివేట్ అవుతుంది.

# మొదటి సినిమాతోనే నాగార్జునతో పోటీ పడిన కామెడీ హీరో



సినిమా పరిశ్రమలో బాక్సాఫీస్ పోటీ కొత్తేమీ కాదు. ఒకే రోజు రెండు లేదా అంతకంటే ఎక్కువ సినిమాలు విడుదల కావడం సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. అయితే, అగ్ర స్థానంలో ఉన్న ఒక కథానా యకుడి సినిమాతో పాటు, సినీ ప్రపంచానికి కొత్తగా పరిచయమవుతున్న ఒక యువ హీరో చిత్రం పోటీ పడటం మాత్రం అరుదైన విషయం. ఈ పోరు కేవలం వసూళ్ల గురించే కాదు, ఒకవైపు అగ్ర నటుడిపై అభిమానుల అపారమైన నమ్మకానికి, మరొకవైపు కొత్త నటుడి భవిష్యత్తును నిర్ణయించే తొలి పరీక్షకు నిదర్శనం.అగ్ర హీరో సినిమా భారీ అంచనాలతో వస్తే, కొత్త సినిమా కనీస అంచనాలు లేకుండానే సత్తా చాటడానికి ప్రయత్నిస్తుంది. ఇలాంటి క్లాష్‌లు ఎప్పుడూ ఊహించని ఫలితాలను, సరికొత్త బాక్సాఫీస్ చరిత్రను సృష్టిస్తూ సినిమా ప్రేమికులకు ఉత్కంఠను రేకెత్తిస్తాయి. 2002లో, అక్కినేని నాగార్జున వంటి అగ్ర కథానాయకుడి 'సంతోషం' చిత్రంతో, అల్లరి నరేష్ వంటి కొత్త నటుడి 'అల్లరి' సినిమా పోటీ పడింది. బాక్సాఫీస్ అంచనాలు, విశ్లేషణలకు భిన్నంగా, ఈ రెండు చిత్రాలు సాధించిన విజయాలు సినీ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచాయి.నాగార్జున అప్పటికే 'మన్మథుడు' వంటి భారీ విజయం తర్వాత వస్తున్నారు. 'సంతోషం' చిత్రం కుటుంబ ప్రేక్షకులను ఆకర్షించే విధంగా, ప్రేమ, కుటుంబ కథాంశంతో వచ్చింది. నాగార్జున ఇమేజ్, మంచి సంగీతం ఉండటంతో అంచనాలు చాలా భారీగా ఉన్నాయి. ఈ చిత్రం అంచనాలకు తగ్గట్టుగానే మంచి విజయాన్ని సాధించింది. అల్లరి నరేష్ సినీ పరిశ్రమకు పరిచయమైన తొలి సినిమా 'అల్లరి'. అప్పటికి ఆయనకు స్టార్ హోదా లేదు, పెద్దగా మార్కెట్ కూడా లేదు. దీంతో అంచనాలు దాదాపు శూన్యం. కొత్త దర్శకుడు, తక్కువ బడ్జెట్‌లో రూపొందించిన ఈ చిత్రానికి పెద్దగా ప్రచారం కూడా జరగలేదు.'అల్లరి' సినిమా హాస్యం, యువతను ఆకట్టుకునే కథాంశంతో ప్రేక్షకులను అలరించింది. నరేష్ నటనలోని కొత్తదనం, హాస్యాన్ని పండించిన తీరు యువతకు బాగా నచ్చింది. మొదటి రోజు వసూళ్లు తక్కువగా ఉన్నా, మౌత్ టాక్ ద్వారా ఈ సినిమా ఊహించని విజయాన్ని సాధించింది. బాక్సాఫీస్ వద్ద రెండు చిత్రాలూ లాభాలను తెచ్చిపెట్టాయి. నాగార్జున 'సంతోషం' తన మార్కెట్‌ను నిలబెట్టుకోగా, 'అల్లరి' చిత్రం అల్లరి నరేష్‌ను పరిశ్రమకు పరిచయం చేసి, ఆయనకు 'అల్లరి' అనే ఇంటి పేరును ఇచ్చింది.ఒకే రోజు అగ్ర హీరో, కొత్త హీరో చిత్రాలు విడుదలైనప్పటికీ, రెండూ విజయం సాధించడం అనేది ఆ సంవత్సరం ఒక అరుదైన సంఘటనగా నిలిచింది. ఈ సంఘటన తెలుగు సినిమా పరిశ్రమలో కథ బలం, కొత్త ప్రతిభ పట్ల ప్రేక్షకులకు ఎంతటి ఆదరణ ఉందో, బాక్సాఫీస్ అంచనాలు ఎప్పుడూ నిజం కాకపోవచ్చో నిరూపించింది.

# మరీ ఇంత మార్వా సినిమాల్లో క్యూట్ గర్ల్



పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.? ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా. ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.? ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.ఆమె మరెవరో కాదు అర్జున్ రెడ్డి బ్యూటీ షాలిని పాండే. విజయ్ దేవరకొండ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం అర్జున్ రెడ్డి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అని చెప్పొచ్చు. హీరోగా విజయ్ దేవరకొండతో పాటు షాలిని పాండేకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. అయితే ఆమె ఆ తర్వాత అదే క్రేజ్ కొనసాగించలేకపోయింది.ఆమె మరెవరో కాదు అర్జున్ రెడ్డి బ్యూటీ షాలిని పాండే. విజయ్ దేవరకొండ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం అర్జున్ రెడ్డి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అని చెప్పొచ్చు. హీరోగా విజయ్ దేవరకొండతో పాటు షాలిని పాండేకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. అయితే ఆమె ఆ తర్వాత అదే క్రేజ్ కొనసాగించలేకపోయింది.అర్జున్ రెడ్డి సినిమా తర్వాత కీర్తి సురేష్ ప్రధానపాత్రలో తెరకెక్కిన మహానటి చిత్రంలో కీలకపాత్ర పోషించింది షాలిని పాండే. ఆ తర్వాత 118, 100 పర్సెంట్ కాదల్, నిశబ్దం, జయేష్‌భాయ్ జోర్దార్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఆశించినంతగా క్రేజ్ రాలేదు.అర్జున్ రెడ్డి సినిమా తర్వాత కీర్తి సురేష్ ప్రధానపాత్రలో తెరకెక్కిన మహానటి చిత్రంలో కీలకపాత్ర పోషించింది షాలిని పాండే. ఆ తర్వాత 118, 100 పర్సెంట్ కాదల్, నిశబ్దం, జయేష్‌భాయ్ జోర్దార్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఆశించినంతగా క్రేజ్ రాలేదు.ఇటీవల అమీర్ ఖాన్ తనయుడితో మహారాజ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి హిట్ సాధించింది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా అద్భుత రెస్పాన్స్ సాధించింది. ఇక ఈ చిత్రంలో షాలినీ పాండే నటనకు గానూ మంచి మార్కులు పడ్డాయి.ఇటీవల అమీర్ ఖాన్ తనయుడితో మహారాజ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి హిట్ సాధించింది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా అద్భుత రెస్పాన్స్ సాధించింది. ఇక ఈ చిత్రంలో షాలినీ పాండే నటనకు గానూ మంచి మార్కులు పడ్డాయి.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. గ్లామరస్‌గా, బికినీలో పోజులిచ్చిన ఈ బ్యూటీ.. కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. మరి మీరు ఓ లుక్కేయండి.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. గ్లామరస్‌గా, బికినీలో పోజులిచ్చిన ఈ బ్యూటీ.. కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. మరి మీరు ఓ లుక్కేయండి.

# స్టార్ హీరోల సినిమాల్లో నటించింది



సినిమా ఇండస్ట్రీలో అందం అభినయం కనిపించకుండా మాయమైన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. సినిమాలకు దూరంగా ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్ ఇప్పటికే ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారు. అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఛాన్స్ లు రాక ఇండస్ట్రీకి దూరం అయ్యారు. అలాంటి వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆతర్వాత అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో అవకాశాలు తగ్గి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చిన్న చిన్న పాత్రలు చేసింది. అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఆతర్వాత కోలీవుడ్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళ్ లో వరుసగా సినిమాలు చేసింది. కానీ లాభం లేకుండా పోయింది. అలాగే కన్నడ, మలయాళంలోనూ ట్రై చేసింది. అయినా సక్సెస్ అవ్వలేదు.ఓ దర్శకుడిని రహస్యంగా పెళ్లి చేసుకొని వార్తల్లోనూ నిలిచింది. ఇంతకూ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.? చాలా మంది ముద్దుగుమ్మలు ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. వారిలో పూనమ్ బజ్వా ఒకరు. నవదీప్ హీరోగా నటించిన మొదటి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆతర్వాత ప్రేమంటే ఇంతే అనే సినిమాలో నటించారు. ఆతర్వాత నాగార్జున హీరోగా నటించిన బాస్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించింది. అలాగే అల్లు అర్జున్ నటించిన పరుగు సినిమాలో హీరోయిన్ సిస్టర్ గా నటించింది. ఆతర్వాత తమిళ్ లోనూ సినిమాలు చేసింది.అలాగే కన్నడ, మలయాళ భాషల్లోనూ సినిమాలు చేసింది. తెలుగులో చివరిగా బాలకృష్ణ నటించిన ఎన్.టి.ఆర్. కథానాయకుడు సినిమాలో కనిపించింది. ఈ సినిమాలో గారపాటి లోకేశ్వరి పాత్రలో నటించింది. ప్రస్తుతం ఈ చిన్నది అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది. తన గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే 'ఓం త్రీడి' సినిమాను తెరకెక్కించిన సునీల్ రెడ్డితో పూనమ్ కి రహస్యంగా పెళ్లి జరిగిందని వార్తలు వచ్చాయి. దీని పై క్లారిటీ లేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అమ్మడి హాట్ ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ అందాల భామ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.

# బొమ్మ దద్దరిల్లిపోవాల్సిందే అయ్యగారి కోసం రంగంలోకి పాన్ ఇండియా డైరెక్టర్




అక్కినేని కుర్ర హీరో, అచ్చం హాలీవుడ్ హీరోల ఉండే హ్యాండ్సమ్ హీరో.. అయినా కూడా అఖిల్‌కు ఇప్పటి వరకు ఒక్క సాలిడ్ హిట్ పడలేదు. చేసిన సినిమాలన్నీ వరుస డిజాస్టర్స్ గా నిలిచాయి. వాటిలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ పర్లేదు అనిపించినా మిగతా సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద పరాజాయాన్ని మూటగట్టుకున్నాయి. ఇక ఎన్నో అంచనాల నడుమ వచ్చిన ఏజెంట్ కూడా దారుణంగా డిజాస్టర్ కావడం అఖిల్ అభిమానులను నిరాశకు గురి చేసింది. మొదటి సినిమా మొదలుకొని ఒక్కటంటే ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అందుకోలేదు. అఖిల్ తో చేసిన దర్శకులు కూడా ఆషామాషీ వ్యక్తులు కాదు. టాలీవుడ్ లో పేరున్న దర్శకులతో అఖిల్ సినిమాలు చేశాడు. కానీ హిట్ మాత్రం మనోడికి అందని ద్రాక్షలా మారింది.చివరిగా స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి డైరెక్షన్ లో భారీ అంచనాల మధ్య విడుదలైన ఏజెంట్ సినిమా దారుణంగా డిజాస్టర్ అయ్యింది. దీంతో అఖిల్ తర్వాతి ప్రాజెక్ట్ ఏంటన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈసారైనా అఖిల్ హిట్ కొడతాడా.? అన్న క్యూరియాసిటీ పెరిగింది. అందుకే కాస్త గ్యాప్ తీసుకున్నా పర్లేదు కానీ సాలిడ్ హిట్‌తో ఇండస్ట్రీని షేక్ చేయాలని అఖిల్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పుడు ఓ సినిమా లైనప్ చేశాడని తెలుస్తుంది. లెనిన్ అనే సినిమాను పట్టాలెక్కించాడు.రురల్ బ్యాక్డ్రాప్ లవ్ స్టోరీతో ఈ సినిమా తెరకెక్కించనున్నారు. కానీ ఈ సినిమాకు హీరోయిన్ కష్టాలు మొదలయ్యాయి. మొదటగా శ్రీలీలను హీరోయిన్ గా ఫిక్స్ చేశారు. పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. కానీ ఆతర్వాత ఆమె సినిమా నుంచి తప్పుకుంది. ఇప్పుడు మరో భామ నటిస్తుందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో స్టార్ డైరెక్టర్ తో అఖిల్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఆ దర్శకుడు ఎవరో కాదు పాన్ ఇండియా డైరెక్టర్ ప్రశాంత్ నీల్. కేజీఎఫ్ సినిమాతో పాపులర్ అయిన ప్రశాంత్ నీల్ సలార్ సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే అఖిల్ తో సినిమా చేయడానికి ప్రశాంత్ నీల్ రెడీగా ఉన్నాడని తెలుస్తుంది. ఇప్పటికే దీని గురించి చర్చలు కూడా

# ఇదేందయ్యా ఇది బిగ్ బాస్‌లో ఊహించని ఎలిమినేషన్

బిగ్ బాస్ సీజన్ 9 చివరి దశకు వచ్చేసింది. ఎవరు టాప్ 5లో నిలుస్తారు. ఎవరు హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేస్తారు అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఇప్పటికే కళ్యాణ్ మొదటి ఫైనలిస్ట్ గా నిలిచాడు. బిగ్ బాస్ ఇచ్చిన టాస్క్ ల్లో అదరగొట్టి మొదటి ఫైనలిస్ట్ అయ్యాడు. అలాగే మిగిలిన వారు కూడా తమ శక్తి మేర ఆడి ప్రేక్షకులను మెప్పించారు. 13వ వారంలో ఎలిమినేషన్ లో ఊహించని కంటెస్టెంట్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుంది. మొదటి నుంచి హౌస్ లో స్ట్రాంగ్ గా ఉన్న ఓ కంటెస్టెంట్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుంది.ఆమె ఎవరో కాదు బిగ్ బాస్ హౌస్ లో మొదటి నుంచి తన ఆటతో ప్రేక్షకులను మెప్పించింది ఆమె ఎవరో కాదు రీతూ చౌదరి. ఇప్పుడు ఈ అమ్మడు హౌస్ నుంచి ఎలిమినేట్ అవ్వనుందని తెలుస్తుంది. ఈ వారం నామినేషన్స్ లో ఆరుగురు హౌస్ మేట్స్ ఉన్నారు. ఈ ఆరుగురిలో సంజన లేదా సుమన్ శెట్టి ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ ఉందని అందరూ అనుకున్నారు. కానీ ఊహించని విధంగా రీతూ ఈవారం హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుందిహౌస్ లో డీమన్ పవన్ తో రాసుకుపూసుకు తిరుగుతూ కావాల్సినంత కంటెంట్ ఇస్తుంది రీతూ చౌదరి. ఇక ఇప్పుడు ఆమె ఎలిమినేట్ అవ్వనుందని తెలుస్తుంది. నిజానికి ఓటింగ్ లో రీతూకి బాగానే ప్రేక్షకులు సపోర్ట్ చేశారు.. కానీ ఎక్కడో తేడా కొట్టి ఆమె ఎలిమినేట్ అవుతుందని తెలుస్తుంది. మొదటి నుంచి రీతూని బిగ్ బాస్ బాగానే సపోర్ట్ చేస్తూ వచ్చాడు. గేమ్ కంటే లవ్ ట్రాక్ ఎక్కువ నడుపుతున్నా కూడా ఆమెకు సపోర్ట్ చేశాడు బిగ్ బాస్. కానీ గత కొన్నిరోజుల నుంచి ఆమె గేమ్ కంటే గొడవలు ఎక్కువ పడుతుంది. చిన్నవాటికి కూడా ఏడవడం.. కాస్త ఓవర్ అనిపించింది.. దాంతో ఆమె హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుంది.

# సుడిగాలి సుధీర్ ఫాలో అవుతున్న ఒకే ఒక్క హీరో



సుడిగాలి సుధీర్.. జబర్దస్త్ ద్వారా కమెడియన్ గా ప్రేక్షకులను మనస్సులో స్థానం సంపాదించుకున్నాడు. జబర్దస్త్ కంటే ముందు మ్యాజిక్ షోస్ ద్వారా పాపులర్ అయిన సుధీర్ ఆతర్వాత జబర్దస్త్ లోకి అడుగుపెట్టాడు. ఆతర్వాత మెల్లగా టీమ్ లీడర్ అయ్యింది తన కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. అలాగే సినిమాల్లోనూ ఛాన్స్ లు అందుకున్నాడు. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన సుధీర్ ఆతర్వాత హీరోగా మారాడు. సుదీర్ హీరోగా వేర్ ఈజ్ విద్యా బాలన్ , నేనోరకం, సాఫ్ట్‌వేర్ సుధీర్, 3 మంకీస్, జ, కోతల రాయుడు, వాంటెడ్ పండుగాడ్, కాలింగ్ సహస్ర వంటి సినిమాల్లో నటించాడు. ఇక ఇప్పుడు గోట్ అనే సినిమాతో పేక్షకుల ముందుకు రానున్నాడు. చిత్రాన్ని జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్‌లో మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఆకట్టుకున్నాయి. చాలా రోజులుగా సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మధ్య ఓ వివాదంలోనూ ఇరుక్కున్నాడు సుధీర్. ఇదంతా పక్కన పెడితే సోషల్ మీడియాలో సుధీర్ కు మంచి క్రేజ్ ఉంది. స్టార్ హీరోలకు సామానంగా సుధీర్ కు ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.ఇక సుధీర్ కూడా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటాడు. తన సినిమాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటూ ఉంటాడు. ఇదిలా ఉంటే ఇన్ స్టా గ్రామ్ లో సుధీర్ ను చాలా మంది ఫాలో అవుతున్నారు. 1.4 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. అయితే సుదీర్ మాత్రం ఒకే ఒక్కరిని ఫాలో అవుతున్నాడు. అది ఎవరినో తెలుసా.. సుధీర్ ఇన్ స్టాలో మెగాస్టార్ చిరంజీవిని ఒక్కరిని మాత్రమే ఫాలో అవుతున్నాడు. సుధీర్ కు చిరంజీవి అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.